



www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 7 మార్చి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 351 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## 12 నుంచి రంజాన్ మాసం ప్రారంభం



● 2లో

# రైతు నేస్తంకు.. సీఎం రేవంత్ శ్రీకారం..





**హైదరాబాద్, మార్చి, 6 (అక్షరం న్యూస్)**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం 'రైతు నేస్తం' కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 110 రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్?ద్వారా ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడారు. రైతులను అన్ని రకాలుగా ఆదుకుంటామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. రైతులు సాంకేతికత అందిపుచ్చుకునేలా ప్రోత్సహిస్తామని తెలిపారు. రైతులకు మేలు చేసేలా తమ ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పుకొచ్చారు. కాగా, డిజిటల్ ఫ్లాట్ ఫాం ద్వారా రియల్ టైంలో రైతు సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ 'రైతునేస్తం' కార్యక్రమాన్ని తీసుకొచ్చింది. రెండు రోజులో

మిగతా 2లో..

## జల వనరులకు మహర్దశ!

- పూడికతీతకు సర్కారు రెడీ
- చెరువుల పునరుద్ధరణపై రేవంత్? ప్రభుత్వం దృష్టి
- ఏప్రిల్ నుంచి పూడికతీత పనులు ప్రారంభం
- జిల్లాల వారీగా మొదలైన సర్వే
- 5 నుంచి 10వేల ఎకరాలకు నీరందించే వాటికే ప్రాధాన్యం
- తొలిదశ చేపట్టే పనులకు సన్నాహాలు
- చెరువుల లిస్ట్ రెడీ చేస్తున్న ఇరిగేషన్ శాఖ


● 2లో



## 18 నుంచి టెన్త్ ఎగ్జామ్స్

- -స్కూళ్లకు చేరిన హాల్ టికెట్స్
- -ఆన్‌లైన్‌లోనూ అందుబాటులో
- -రాత పరీక్షకు 5.08 లక్షల మంది విద్యార్థులు
- -2676 ఎగ్జామ్ సెంటర్స్ ..
- -ఐదు నిమిషాలు గ్రేస్ టైమ్
- -నిమిషం నిబంధన సడలింపు

● 2లో



## ఇందిరమ్మ ఇళ్లపై రేవంత్ ప్రభుత్వం కీలక నిర్ణయం



**హైదరాబాద్, మార్చి, 6 (అక్షరం న్యూస్)**

తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తాను ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వరుసగా అమలు చేసుకుంటూ వస్తోంది. ఇప్పటికే నాలుగు పథకాలను అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా మరో ప్రతిష్టాత్మకమైన పథకాన్ని అమలు చేసేందుకు సిద్ధమవుతోంది. ప్రతి నిరుపేదకు ఇల్లు ఉండాలనే లక్ష్యంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇందిరమ్మ ఇంటి పథకాన్ని అమలు చేయబోతోంది. ఈ పథకం కింద అర్హులు ఎవరు? ఏ ప్రామాణికంగా లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారనేది ఆసక్తికరంగా మారింది. ఈ పథకంపై గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కీలక ఆదేశాలు జారీచేశారు. ఇళ్ల నిర్మాణానికి మార్గదర్శకాలు విడుదల చేయాలని, తొలి విడతలో నియోజకవర్గానికి 3500 ఇళ్లు మంజూరు చేసినట్లు గుర్తుచేశారు. స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు సాయం చేస్తున్నామని, కనీసం 400 చదరపు అడుగుల్లో ఇంటి నిర్మాణం జరిగేలా చూడాలని పొంగులేటి అధికారులకు సూచించారు. ఇంటి నిర్మాణంలో ఎవరూ, ఎక్కడా అవినీతికి పాల్పడే చిన్న అవకాశం కూడా ఇవ్వొద్దని, అలా జరగకుండా చూడాల్సిన బాధ్యత కూడా అధికారులదేనని మంత్రి స్పష్టం చేశారు.

ప్రజా పాలనకు వచ్చిన దరఖాస్తులు, రేషన్ కార్డుల ఆధారంగా లబ్ధిదారుల ఎంపిక చేపట్టనున్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం హడ్కో నుంచి ఇప్పటికే రూ.3వేల కోట్ల రుణం తీసుకుంది. వీటితో తెలంగాణ వ్యాప్తంగా 95,235 ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తారు. రుణం పొందేందుకు హడ్కో పేర్కొన్న షరతులను హౌసింగ్ బోర్డు అంగీకరించేలా ప్రభుత్వం అనుమతిచ్చింది. దీనికి సంబంధించిన ఉత్తర్వులు జారీ చేసింది. హడ్కో రుణానికి తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే గ్యారంటీ కూడా ఇచ్చింది.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

గవర్నర్ తమిళిసై సౌందరరాజన్.



● 2లో

## జుకర్‌బెర్గ్‌కు ఒక్క రోజులో రూ.25 వేల కోట్ల నష్టం



**హైదరాబాద్, మార్చి, 6 (అక్షరం న్యూస్)**

భారత్ తో పాటు అనేక దేశాల్లో ఫేస్ బుక్, ఇన్ స్టాగ్రామ్, థ్రెడ్స, మెసెంజర్ నిలిచిపోయవడంతో మెటా కు భారీ నష్టం వాటిల్లింది. ప్రపంచ వ్యాప్తంగా మెటా ఫ్లాగ్ షిప్ ఫ్లాట్ పారమ్ లు అయిన ఫేస్ బుక్, ఇన్ స్టాగ్రామ్ ల అంతరాయం ఏర్పడంతో %జజుూ% మార్క్ జుకర్ బర్గ్ ఒక్క రోజులో దాదాపు 3 బిలియన్ లు అంటే సుమారు రూ.24,741కోట్లు ) నష్టాన్ని చవిచూశారు.ఈ ఫ్లాట్ ఫారమ్ లు యాక్సెస్ చేయలేకపోతున్నాం.. లాగ అవుట్ అవుతున్నామని యూజర్లు చాలామంది %శ% లో తెలిపారు. మీమ్స్, జోక్ లతో బిలియన్ల కొద్ది యూజర్లు తమ అసహనాన్ని వ్యక్తం చేశారు.ఒక్క రోజులో మార్క్ జుకర్ బర్గ్ నికర విలువ 2.79 బిలియన్ డాలర్లు తగ్గి బ్లూమ్ బెర్ బిలియనీర్స్ ఇండెక్స్ లో 176బిలియన్

మిగతా 2లో..

## ప్రయాణికులకు టీఎస్ఆర్టీసీ గుడ్‌న్యూస్..

ఆ బస్సుల్లో 10 శాతం డిస్కౌంట్!




**హైదరాబాద్, మార్చి, 6 (అక్షరం న్యూస్)**

ప్రయాణికులకు టీఎస్ఆర్టీసీ గుడ్‌న్యూస్ చెప్పింది. సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు భారీ డిస్కౌంట్ ప్రకటించింది. సాధారణ టికెట్ ధరలో ప్రయాణికులు బుక్ చేసుకునే బెర్త్‌లపై 10 శాతం రాయితీని కల్పించింది. లహరి ఏసీ స్లీపర్, ఏసీ స్లీపర్ కమ్ సీటర్ బస్సులు తిరిగే అన్ని రూట్లలో ఈ రాయితీ వర్తిస్తుందని టీఎస్ఆర్టీసీ తెలిపింది. ఏప్రిల్ 30వ తేదీ వరకు

మిగతా 2లో..

## యాదగిరిగుట్ట'పైనా విచారణ జరుపుతాం



బీఆర్ఎస్ ఖాళీ

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**హైదరాబాద్, మార్చి, 6 (అక్షరం న్యూస్)**

గత ప్రభుత్వ పలు పథకాలు, పనులపై ఇప్పటికే విచారణ జరుగుతుండగా.. మరికొన్నింటిపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టిసారించింది. ఈ నేపథ్యంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కీలక ప్రకటన చేశారు.యాదగిరిగుట్ట నిర్మాణంపై విచారణ చేయిస్తామని

మిగతా 2లో..

# జల వనరులకు మహర్దశ!

**హైదరాబాద్, మార్చి, 6 (అక్షరం న్యూస్)**

రాష్ట్రంలోని చెటరువుల్లో మిషన్ కాకతీయ కింద 27, 627 చెరువుల పూడిక తీయడంతో 25 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరిగింది. అయితే.. మిగతా వేలాది చెరువుల పూడిక తీయాల్సి ఉంది. 1956లో 70 వేల చెరువులున్నట్లు అధికారిక నివేదిక ఉండగా ఈ చెరువుల్లో కాకతీయులు నిర్మించినవి అధికంగా ఉన్నాయి. కళ్యాణ చాళుక్యులు, ఆసఫ్ జాహీలు, నిజాంలు నిర్మించిన చెరువులు కూడా ఉన్నాయి. అయితే.. 70 వేల చెరువుల్లో ప్రస్తుతం తెలంగాణలో 46, 531 చెరువులున్నాయి. వీటిలో పట్టణ ప్రాంత చెరువులు మినహా.. వ్యవసాయ యోగ్యమైన చెరువుల పూడిక తీయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

12 వందల గొలుసుకట్టు చెరువులు..

ఈ చెరువుల్లో క్రీ.శ. 1323 వరకు కాకతీయులు నిర్మించిన 12 వందల గొలుసు కట్టు చెరువులు కూడా ఉన్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో మెదక్ 7,941. మహబూబ్ నగర్ 7,480,కరీంనగర్ 5,939, వరంగల్ 5,839, నల్గొండ 4,762, ఖమ్మం 4,517, ఆదిలాబాద్ 3,951, నిజామాబాద్ 3,251, రంగారెడ్డి 2,851 చెరువులు ఉన్నాయి. వీటిలో అత్యంత ప్రాధాన్యత కలిగిన చెరువులను మొదటి దశలో పునరుద్ధరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. తొలిదశలో 5 నుంచి 10వేల ఎకరాలకు సాగునీరు అందించే చెరువుల కట్టల బలోపేతం, పూడిక తీత, తూముల పునర్ నిర్మాణం చెయనున్నట్లు అధికారులు తెలిపారు.

పర్యాటక ప్రాంతాలుగా చెరువులు

రాష్ట్రంలో అత్యంత చారిత్రిక ప్రాధాన్యం గల చెరువులను పునరుద్ధరించి.. చెరువుల్లో బోటింగ్ సౌకర్యాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర పర్యాటక శాఖ ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించింది. చెరువుల దగ్గర నిర్మించిన రాజుల చరిత్రను తెలిపే బోర్డులు, పురావస్తు ప్రాధాన్యతలను తెలిపే బోర్డులు ఏర్పాటు చేసేందుకు సమగ్ర ప్రణాళికలను రూపొందిస్తున్నారు. ప్రాచీన చెరువుల్లో క్రీస్తు పూర్వం నాటి శాతవాహన రాజులు నిర్మించినవు కూడా ఉన్నాయి. అలాగే సహజసిద్ధంగా ఏర్పడి ఆదిమానవుల ఆవాసాలుగా నిలిచిన ప్రాధాన్యం గల చెరువులు కూడా ఉన్నాయి.

స్వాగతిస్తున్నాం

చెరువుల పునరుద్ధరణ అనివార్యమని రిటైర్డ్ ఇంజనీర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్యాంప్రసాద్ రెడ్డి అన్నారు. నిజాం కాలంలో 244 టీఎంసీల నీరు చెరువుల ద్వారనే వ్యవసాయానికి అందేదని తెలిపారు. అయితే.. 1956 లెక్కల అనంతరం ప్రస్తుతం కబ్జాలకు గురికాగా మిగిలిన చెరువులనైనా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. చెరువుల పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం కావడంపై ఆయన స్వాగతం తెలిపారు. వ్యవసాయానికి అత్యంత ఉపయోగకరమైన చెరువుల పునరుద్ధరణతో తెలంగాణ సస్యశ్యామలమయ్యే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయన్నారు.

# రైతు నేస్తంకు.. సీఎం రేవంత్ శ్రీకారం..

ఆత్మహత్య, కారణం ఆ రాజకీయ నాయకుడే, నటి వీడియో వైరల్, మేడమ్ ? ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక క్లస్టర్ చొప్పున ఎంపిక చేసిన ప్రభుత్వం.. త్వరలో దశలవారీగా మొత్తం 2601 క్లస్టర్ల పరిధిలో ఉన్న రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్సింగ్ సదుపాయం కల్పించనుంది. ఇందుకోసం రూ. 100 కోట్ల వరకు ప్రభుత్వం ఖర్చు చేయనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు వ్యవసాయ విస్తరణ సేవలతోపాటు శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం అందించనున్నారు. దీంతో రైతులు పంటల రక్షణతోపాటు ఎక్కువ దిగుబడిని సాధించే అవకాశాలున్నాయి.

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రైతులకు చేదోడు వాదోడుగా డిజిటల్ ఫ్లాట్ ఫారం రైతు నేస్తం ఉపయోగపడుతుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులతో క్షేత్రస్థాయిలో సమస్యలపై రైతులతో చర్చించి వాటికి పరిష్కారం దిశగా సూచనలు ఇస్తారన్నారు. రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం ద్వారా రైతుల సమస్యలను పరిష్కరించే వినూత్న కార్యక్రమం 'రైతు నేస్తం'ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులతో కలసి రేవంత్ రెడ్డి, నేడు సచివాలయంలో ప్రారంభించారు.

2601 రైతు వేదికలలో వీడియో కాన్ఫ రెన్స్ సదుపాయం

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. దశలవారీగా 3 సంవత్సరాల్లో 2601 రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ల స్థాపన చేయనున్నట్లు చెప్పారు. రూ.97కోట్లతో ఈ ప్రాజెక్టు అమలు చేస్తామన్నారు. మొదటి దశలో 110 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏర్పాట్లు చేస్తున్నామని, దీని కోసం ప్రభుత్వం ఇప్పటికే రూ.4.07 కోట్లు విడుదల చేసిందని తెలిపారు.

ఆన్ లైన్ లోనే రైతులకు సూచనలు

గ్రామాల నుంచే రైతులు ఆన్ లైన్‌లో తమ పంటలకు సంబంధించిన సలహాలు, సూచనలు అందుకోవచ్చన్నారు. తమ అనుభవాలను ఇతర రైతులతో పంచుకోవచ్చని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రతి మంగళవారం, శుక్రవారం విస్తరణాధికారులు, రైతులతో రైతు నేస్తం కార్యక్రమం అమలవుతుందన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చర్ యూనివర్సిటీ సహకారంతో రాష్ట్ర వ్యవసాయశాఖ రైతులకు భరోసానిచ్చేందుకు ఈ కార్యక్రమం చేపట్టిందని సీఎం చెప్పారు.

# యాదగిరిగుట్ట'పైనా విచారణ జరుపుతాం

స్పష్టం చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడి మాట్లాడుతూ.. నాలుగు నెలల్లో ప్రభుత్వ ప్రతిష్ఠ దిగజార్చారని ప్రతిపక్ష నేతలు కామెంట్స్‌చేస్తున్నారని.. కానీ, సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయని, కాంగ్రెస్‌ప్రభుత్వంతో అన్ని వర్గాల వారు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఆర్‌ఆర్‌ఆర్‌రోడ్డు నిర్మాణంలో ఎవరికీ ఇబ్బందులు కలగకుండా రహదారి నిర్మాణం ఉంటుందని స్పష్టం చేశారు. బీఆర్‌ఎస్‌పార్టీ ఖాళీ అయిందని ధ్వజమెత్తారు.

ఎన్నికల నోటిఫికేషన్‌రాబోతుందని అభివృద్ధి కార్యక్రమాలు ప్లాన్‌చేసుకుంటున్నామని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం మొత్తం సంపదను దోచుకుని తిన్నదని బీఆర్‌ఎస్‌పై విమర్శలు చేశారు. గత ప్రభుత్వం 6 వేల స్కూల్స్?మూసి వేసిందని మండిపడ్డారు. కానీ, కాంగ్రెస్‌ప్రభుత్వం వచ్చిన మూడు నెలల్లోనే 30 వేల ఉద్యోగాలు ఇచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు వేశామని చెప్పుకొచ్చారు.

నిరుద్యోగుల కోసం గ్రూప్1, డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చామన్నారు మంత్రి కోమటిరెడ్డి. పద్ధతి ప్రకారం ఉద్యోగ నియామకాలు జరుగుతున్నాయన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌పార్టీకి ఒక్క సీటు కూడా రాదని మంత్రి కోమటిరెడ్డి జోస్యం చెప్పారు. కాంగ్రెస్‌పార్టీ అత్యధిక లోక్‌సభ సీట్లు గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. 13 నుంచి 14 ఎంపీ సీట్లు గెలుచుకుంటుందన్నారు. రెండు అసెంబ్లీ సమావేశాలకు బీఆర్‌ఎస్‌అధినేత కేసీఆర్?రాలేదని ధ్వజమెత్తారు.

# తొలి విడతలో సొంత స్థలం ఉన్న వారికే ఇందిరమ్మ ఇండ్లు



హైదరాబాద్ : ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఆరు గ్యారంటీలలో ఇప్పటికే నాలుగు గ్యారెంటీలను అమలు చేశాం. ఈ నెల 11న భద్రాచలం రాములోని సన్నిధిలో ఐదవ గ్యారంటీ ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నిరుపేదలకు నిలువ నీడను కల్పించడం ప్రభుత్వాల తక్షణ కర్తవ్యమన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల సహాయం అందించడానికి అవసరమైన కార్యచరణను ప్రారంభించిందన్నారు.

బుధవారం సచివాలయంలో హౌసింగ్ కార్పొరేషన్ అధికారులతో ఇందిరమ్మ ఇండ్లపై మంత్రి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తొలి విడతగా ఈ సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్లను మంజూరు చేస్తున్నామని వెల్లడించారు.

తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్, జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పర్యవేక్షిస్తారని చెప్పారు. తొలి విడతలో సొంత స్థలం కలిగిన వారికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రూ.5 లక్షల రూపాయలు మంజూరు చేయనున్నామని, 400 చదరపు అడుగులకు తక్కువ కాకుండా ఇండ్లను నిర్మించాలని, హాలు, బెడ్ రూమ్ తో పాటు వంటగది, బాత్ రూమ్ తప్పనిసరిగా ఉండాలన్నారు.

మహిళల పేరుపైన ఇండ్లను మంజూరు చేస్తామని, ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఆహార భద్రత కార్డు ఆధారంగా లబ్దిదారుల ఎంపిక చేస్తారన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంభందించిన మార్గదర్శకాలను వెంటనే విడుదల చేయాలని అధికారులకు సూచించారు.

# 18 నుంచి టెన్త్ ఎగ్జామ్స్

**హైదరాబాద్, మార్చి, 6 (అక్షరం న్యూస్)**

తెలంగాణలో పదో తరగతి పరీక్షల హాల్ టికెట్లు రేపు విడుదల కానున్నాయి. ఈ నెల 18వ తేదీ నుంచి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రింటెడ్ హాల్ టికెట్లను స్కూళ్లకు అధికారులు పంపించారు. అలాగే స్కూళ్ల యాజమాన్యాలతో సంబంధం లేకుండా వెబ్‌సైట్ నుంచి విద్యార్థులు నేరుగా హాల్టికెట్లు డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించనున్నారు. ఈ పరీక్షల కోసం 2,676 సెంటర్లను ఏర్పాటు చేయగా.. 5.08 లక్షల మంది విద్యార్థులు హాజరవనున్నారు. పదోతరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు టెన్త్ పరీక్షలు జరగనున్నాయి. మరోవైపు, 18వ తేదీనే ఇంటర్ పరీక్షలు ముగియనున్నాయి. ఇక టెన్త్ పరీక్షలలోనూ నిమిషం నిబంధనలో మార్పు చేశారు.. గ్రేస్ పిరియడ్ ను అయిదు నిమిషాలకు పెంచారు.

పదో తరగతి పరీక్షల షెడ్యూల్ ఇదే..

మార్చి 18: ఫస్ట్ లాంగ్వేజ్(తెలుగు, కాంపోజిట్ కోర్సు)
మార్చి 19: సెకండ్ లాంగ్వేజ్( హిందీ)
మార్చి 21: థర్డ్ లాంగ్వేజ్ (ఇంగ్లీష్)
మార్చి 23: మ్యాథమెటిక్స్
మార్చి 26: సైన్స్ పేపర్ -1(ఫిజిక్స్)
మార్చి 28: సైన్స్ పేపర్ -2(బయాలజీ)
మార్చి 30: సోషల్ స్టడీస్
ఏప్రిల్ 1: ఒకేషనల్ కోర్సు (సంస్కృతం, అరబిక్ మొదటి పేపర్),
ఏప్రిల్ 2: ఒకేషనల్ కోర్సు(సంస్కృతం, అరబిక్ రెండో పేపర్)

# కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థుల జాబితా ఖరారు



**హైదరాబాద్, మార్చి, 6 (అక్షరం న్యూస్)**

తెలంగాణలో మెజార్టీ ఎంపీ స్థానాలపైన కాంగ్రెస్ గురి పెట్టింది. అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన విజయం కొనసాగించాలని భావిస్తోంది. అందులో భాగంగా ఎంపీ అభ్యర్థుల ఎంపిక పైన ఫోకస్ చేసింది. సీఎం రేవంత్ ఢిల్లీ వెళ్తున్నారు. ఇప్పటికే ఎంపీ ప్రతిపాదిత అభ్యర్థుల జాబితా పార్టీ నాయకత్వానికి అందించారు. పార్టీ తొలి జాబితాలోనే తెలంగాణ అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉంది. ఇందులో భాగంగా 12 మంది పేర్లు ఖరారైనట్లు తెలుస్తోంది. ఢిల్లీకి సీఎం రేవంత్: ముఖ్యమంత్రి రేవంత్ కు కాంగ్రెస్ నాయకత్వం బిగ్ టాస్క్ అప్పగించింది. తెలంగాణలోని 17 ఎంపీ స్థానల్లో మెజార్టీ స్థానాలను గెలవాలని నిర్దేశించింది. సీఎంగా...పీసీసీ చీఫ్ గా రేవంత్ కు ఈ ఎన్నికలు ప్రతిష్ఠాత్మకంగా మారుతున్నాయి. బీజేపీ ఈ ఎన్నికల్లో తెలంగాణ నుంచి పోటీ చేసే 9 మంది అభ్యర్థుల పేర్లను తొలి జాబితాలోనే ప్రకటించింది. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ గ్యారంటీలు లోక్‌సభ మేనిఫెస్టో హైలైట్స్ ఇవే? కాంగ్రెస్ తమ తొలి విడత జాబితాలోనే తెలంగాణలోని ఎంపీ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసే అవకాశం కనిపిస్తోంది. రేపు (గురువారం) ఢిల్లీలో సమావేశం అనంతరం లోక్‌సభ అభ్యర్థులపై క్లారిటీ రానున్నట్టు తెలుస్తోంది. ఏఐసీసీ ఆమోదంతో రేపు సాయంత్రం లేదా ఎల్లుండి కాంగ్రెస లోక్‌సభ నియోజకవర్గాల అభ్యర్థులను ప్రకటించే అవకాశాలున్నాయి. తొలి జాబితా సిద్దం: తెలంగాణలోని 17 స్థానాల్లో భాగంగా 16 స్థానాలకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను కాంగ్రెస్ స్క్రినింగ్ కమిటీ పరిశీలించింది. అందులో 12 మంది వరకు అభ్యర్థులను ఖరారు చేసినట్లు తెలుస్తోంది. తొలి విడతలో 8 లేదా 9 మంది అభ్యర్థులను ప్రకటించే ఛాన్స్ ఉంది. ఇప్పటికే కోస్గి సభలో సీఎం రేవంత్ మహబూబ్ నగర్ అభ్యర్థిగా వంశీచందర్ రెడ్డి పేరు ప్రకటించారు. కరీంనగర్–ప్రవీణ్ కుమార్ రెడ్డి, పెద్దపల్లి – గడ్డం వంశీ, నిజామాబాద్ – ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, జహీరాబాద్ – సురేశ్?షెట్కార్, చేవెళ్ల – సునీతా మహేందర్ రెడ్డి, సికింద్రాబాద్ – బొంతు రామ్మోహన్ లేదా ఆయన సతీమణి పేర్లు పరిశీలనతో ఉన్నట్లు తెలుస్తోంది. నల్గొండ – జానారెడ్డి లేదా రఘువీర్ రెడ్డి లో ఒకరికి ఛాన్స్ దక్కనుంది.

# వ్యవసాయ అధికారులు రైతులకు సూచనలు ఇవ్వాలి



హైదరాబాద్: వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు సలహాలు, సూచనలు ఇవ్వాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం నాడు తెలంగాణ సచివాలయంలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 'రైతు నేస్తం' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ..... రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్‌ను అనుసంధానం చేయడానికి రైతుల సమస్యలను పరిష్కరించే 'రైతు నేస్తం' పేరిట వినూత్న కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. దశలవారీగా మూడేళ్లలో 2601 రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ల స్థాపన, రూ.97 కోట్లతో ప్రాజెక్టును అమల్లోకి తీసుకువస్తున్నట్లు తెలిపారు.

మొదటి దశలో 110 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఇందుకోసం ప్రభుత్వం రూ. 4.07 కోట్లు విడుదల చేసిందన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రైతులకు చేదోడు వాదోడుగా డిజిటల్ ఫ్లాట్ ఫారాలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. గ్రామాల నుంచే రైతులు ఆన్‌లైన్‌లో తమ పంటలకు సంబంధించిన సమస్యలపై అధికారులకు తెలియజేయవచ్చని అన్నారు. అలాగే రైతుల అనుభవాలను పంచుకోవచ్చని తెలిపారు. ప్రతి మంగళవారం, శుక్రవారం విస్తరణాధికారులు, రైతులతో 'రైతు నేస్తం' కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని చెప్పారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చర్ యూనివర్సిటీ సహకారంతో రాష్ట్ర వ్యవసాయశాఖ రైతులకు భరోసానిచ్చేందుకు ఈ కార్యక్రమం చేపట్టామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

# 12 నుంచి రంజాన్ మాసం ప్రారంభం

## ముస్లిం ఉద్యోగులకు గుడ్‌న్యూస్

**హైదరాబాద్, మార్చి, 6 (అక్షరం న్యూస్)**


పవిత్ర రంజాన్ మాసం మార్చి 12వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో అన్ని ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న రెగ్యులర్ ఉద్యోగులతో పాటు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు గంట ముందే ఇంటికి వెళ్లేలా వెసులుబాటు కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మార్చి 12 నుంచి ఏప్రిల్ 14వ తేదీ వరకు ముస్లిం ఉద్యోగులు సాయంత్రం 4 గంటలకే తమ విధులు ముగించుకుని ఇంటికి వెళ్లొచ్చని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నెలవంక దర్శనం మరుసటి రోజు నుంచి ఉపవాస దీక్షలు ప్రారంభం కానున్నాయి.

ఇస్లాంలో రంజాన్ మాసానికి అత్యంత ప్రాధాన్యత ఉంది. దివ్య గ్రంథమైన పవిత్ర ఖురాన్ ఈ మాసంలోనే దివి నుంచి భువిపైకి అవతరించింది. దీనికి ప్రతీకగా ఈ మాసంలో ఉపవాసాలను ఆచరిస్తారు. రంజాన్ మాసంలో సూర్యోదయానికి ముందు ముస్లింలు ఉపవాస దీక్షను ప్రారంభించి ప్రార్థనల్లో పాల్గొంటారు. సాయంత్రం సూర్యాస్తమయం అనంతరం ఉపవాస దీక్షను విరమిస్తారు.


# బ్యారేజీల పరిశీలనకు అధునాతన టెక్నాలజీ..

## కమిటీకి పూర్తి సహకారం ఉంటుందన్న ఉత్తమ్

కాళేశ్వరం: కాళేశ్వరం ప్రాజెక్టులోని కీలకమైన మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల కుంగుబాటుపై అధ్యయనానికి ఎన్డీఎస్ఏ కమిటీకి పూర్తి సహకారం ఉంటుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన హైదరాబాద్‌లో మాట్లాడుతూ.. "బ్యారేజ్ డ్యామేజీకి గల కారణాలు చెప్పాలి. సమస్యకు కారణం ఎవరు అనేది అడిగాం. వర్షాలు రాకముందే మేడిగడ్డ విషయంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి. బ్యారేజీలకు మరమ్మతులు చేసేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. %చీఱూా% కమిటీకి పూర్తి సహకారం ఉంటుంది. ప్రభుత్వం వద్ద ఉన్న అన్ని డాక్యుమెంట్స్ %చీఱూా% కమిటీకి ఇవ్వాలని కోరుతున్నాం. ఎవరైనా %చీఱూా% కమిటీకి సహకరించకపోతే, డాక్యుమెంట్స్ దాచితే కఠిన చర్యలు తీసుకుంటాం. గురువారం ఉదయం మేడిగడ్డ, తరువాత అన్నారం బ్యారేజీల పరిశీలన ఉంటుంది. 8వ తేదీ సుందిల్ల బ్యారేజ్‌ని పరిశీలిస్తాం. కాళేశ్వరం మళ్లీ అందుబాటులోకి వస్తే రాష్ట్రానికి మంచిది. వర్షాకాలానికి ముందే అందుబాటులోకి వస్తే మరీ మంచిది. ఎల్ అండ్ టీ సంస్థ బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. ప్రభుత్వం చట్టప్రకారం వెళ్తోంది" అని ఉత్తమ్ అన్నారు.



# రథయాత్ర కరపత్రం ఆవిష్కరణ చేసిన మంత్రి దామోదర్ రాజనర్సింహ



**హైదరాబాద్, మార్చి, 6 (అక్షరం న్యూస్)**

ఝరాసంగం మండలం బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం వ్యవస్థాక పీఠాధిపతులైన దత్తగిరి మహారాజ్ 45వ వార్షిక అమరథితి సందర్భంగా ఈ నెల 20వ తేదీ నుంచి 27 తేదీ వరకు బెల్లాపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం నుంచి బర్దిపూర్ ఆశ్రమం వరకు కొనసాగే రథయాత్ర పాదయాత్ర పల్లకి సేవ కరపత్రాన్ని బుధవారం నాడు హైదరాబాద్ సచివాలయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చేతులమీదుగా ఆవిష్కరించారు.ఏడు రోజులపాటు కొనసాగే రథయాత్ర పాదయాత్ర పల్లకి సేవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అవధూత గిరి పేర్కొన్నారు.గ్రామ గ్రామాన విశ్వమాన ఆధ్యాత్మిక సభలు, భజన సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**హైదరాబాద్, మార్చి, 6 (అక్షరం న్యూస్)**

మహిళా దినోత్సవం అనేది ఒక్క రోజు కాదని, ప్రతిరోజు మహిళలని గౌరవించాలన్నారు గవర్నర్ తమిళిసై సౌందరరాజన్. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ లోని బిట్స్ పిలాని కళాశాలలో జరిగిన వీ ఫర్ యూ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ%ఞా% మహిళలు అన్నిరంగాల్లో రాణించాలన్నారు. అనంతరం వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళలను గవర్నర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ బ్యాడ్మింటన్ ప్లేయర్ సైనా నెహ్వాల్, తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాషా బిష్త్, బాలీవుడ్ నటి, మోటివేషనల్ స్పీకర్ తానాజ్ ఇరానీ, ఫ్యాషన్ డిజైనర్ సోషలిస్ట్, ఫిట్‌నెస్ అండ్ కాన్షియస్ లివింగ్ ఇన్‌ఫ్లుయెన్సర్ శిల్పా రెడ్డి పాల్గొన్నారు.

# ప్రయాణికులకు టీఎస్‌ఆర్టీసీ గుడ్‌న్యూస్..

ఈ డిస్కౌంట్ ఉంటుందని.. ప్రయాణికులు ఈ డిస్కౌంట్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించింది. లహరి ఏసీ స్లీపర్ బస్సులు హైదరాబాద్ నుంచి చెన్నై, తిరుపతి, విశాఖపట్నం, బెంగళూరు రూట్లలో నడుస్తుండగా.. లహరి ఏసీ స్లీపర్ కమ్ సీటర్ సర్వీసులు హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్, అసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్‌కు, గోదావరిఖని–బెంగళూరు, కరీంనగర్–బెంగళూరు, నిజామాబాద్ –తిరుపతి, నిజామాబాద్ –బెంగళూరు, వరంగల్–బెంగళూరు రూట్లలో తిరుగుతున్నాయి. ఈ రూట్లలో సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు 10 శాతం రాయితీని వినియోగించుకుని, టీఎస్‌ఆర్టీసీ బస్సుల్లో క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సంస్థ సూచించింది.

# జుకర్‌బెర్గ్‌కు ఒక్క రోజులో రూ.25 వేల కోట్ల నష్టం

డాలర్లకు చేరుకుంది. ఈ క్షీణత ఉనప్పటికీ జుకర్ బర్గ్.. ప్రపంచవ్యాప్తంగా నాల్గవ సంపన్న వ్యక్తిగా తన స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. ఫేస్ బుక్, ఇన్ స్టా, థ్రెడ్స్ లలో అంతరాయం తర్వాత మెటా షేర్లలో 1.6 శాతం తగ్గడంతో నికర విలువలో కోతపడింది. వాల్ స్ట్రీట్ లో ఓవర నైట్ ట్రేడింగ్ సెషన్ లో మెటా షేర్ల ముగింపు ధర ఒక్కొక్కటి 490.22 డాలర్లు గా ఉంది. మంగళవారం రాత్రి 8.30 నుంచి ఈ సాంకేతిక సమస్య ఏర్పడి 2 గంటల పాటు కొనసాగింది. ఈ విషయం మెటా ప్రత్యర్థి ఫ్లాట్ ఫారమ్ అయిన %ళ% లో విమర్శలు, మీమ్స్, జోక్ లు ఓ రేంజ్ లో పేలాయి. అయితే వైట్ హౌజ్ జాతీయ భద్రతా మండలి పరిస్థితిని సమీక్షించి ఎటువంటి సైబర్ అటాక్స్ లేవని తెలిపింది.

# నిబంధనల మేరకు సజావుగా పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సెక్టార్ అధికారులు సన్నద్ధం కావాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
-ఎన్నికల నిబంధనలపై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి
-ప్రీ పోల్, పోల్ డే, పోస్ట్ పోల్ నిర్వహించాల్సిన విధులను కట్టుదిట్టంగా అమలు చేయాలి
-ఎన్నికలలో మనకు కేటాయించిన విధుల నిర్వహణలో అలసత్వం వహించవద్దు
-పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై సెక్టార్ అధికారులతో అవగాహన కార్యక్రమం నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి -06 అక్షరం న్యూస్**

రాబోయే పార్లమెంట్ ఎన్నికలను భారత ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం సజావుగా నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధం కావాలని, ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులు కీలకపాత్ర పోషించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై సెక్టార్ అధికారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో డిసిపి ఎం.చేతన, అదనపు కలెక్టర్‌లు జే.అరుణశ్రీ, జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి, ప్రతి ఎన్నికను ఒక కొత్త ఎన్నికగా మాత్రమే మనం పరిగణించాలని, ఎన్నికల కమీషన్ మనకు కేటాయించిన విధులను ఎటువంటి అలసత్వం వహించకుండా సంపూర్ణంగా పూర్తి చేయాలని, ఎన్నికల సందర్భంగా ఏ చిన్న పొరపాటు జరిగిన పరిణామాలు తీవ్రంగా ఉంటాయని కలెక్టర్ తెలిపారు.ఎన్నికల నిర్వహణకు సంబంధించి అవసరమైన అన్ని రకాల శిక్షణను ఎన్నికల కమీషన్ అందిస్తుందని, క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే సమయంలో మనకు ఎన్నికల నిబంధనలపై పట్టు లేకపోతే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటామని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఎన్నికకు కొన్ని కొత్త నిబంధనలు వస్తాయని, ఎన్నికల నేపథ్యంలో సెక్టార్ అధికారులంతా మరోసారి ఎన్నికల విధి నిర్వహణ, సెక్టార్ అధికారుల, ప్రిసైడింగ్ అధికారుల బాధ్యత, ఈవిఎం యంత్రాల నిర్వహణ, ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలెన్స్ టీం, వీడియో సర్వేలెన్సు టీం, ఎన్నికల వ్యయ మానిటరింగ్ బృందం, అకౌంటింగ్ బృందాల విధులు, వారు పాటించాల్సిన నియమాలను పునరావృతం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులు కీలకపాత్ర పోషించాల్సి ఉంటుందని, ప్రీ పోల్, పోల్ డే, పోస్ట్ పోల్ వారు పాటించాల్సిన విధులపై అవగాహన కలిగి ఉండాలని, క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే సమయంలో నిబంధనలపై ఏమాత్రం పట్టు కోల్పోయిన ఇబ్బందులు ఎదురవుతాయని, ఒకటికి రెండుసార్లు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా తెలుసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల పోలింగ్ కంటే ముందు సెక్టార్ అధికారులు వారి సెక్టార్ పరిధిలోని బూత్ స్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రతి ఓటరు ఓటరు జాబితాలో తమ పేరు ముందస్తుగా చెక్ చేసుకునేలా అవగాహన కల్పించాలని, పోలింగ్ కేంద్రాల రూట్ పరిశీలించాలని, పోలింగ్ కేంద్రాలలో ఓటరు సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన సదుపాయాలు పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల పోలింగ్ సమయంలో మాక్ పోల్ నిర్వహణ, సకాలంలో పోలింగ్ ప్రారంభించడం, ప్రతి రెండు గంటలకు పోలింగ్ వివరాల నివేదిక సమర్పించడం, పోలింగ్ అనంతరం రిసెప్షన్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయడం, మొదలైన పనులు సెక్టార్ అధికారులు పర్యవేక్షించా లని, పోలింగ్ తర్వాత పోలింగ్ జరిగిన తీరుపై నివేదిక సమర్పించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు.ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించి సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవాలని అన్నారు. భారత ఎన్నికల కమీషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఈవీఎం యంత్రాల ప్రోటోకాల్ పాటించాలని, ఈవీఎం యంత్రాలను ప్రభుత్వ వాహనాలలో మాత్రమే తరలించాలని, రిజర్వ్ ఈవీఎం యంత్రాలపై తప్పనిసరిగా స్టిక్కర్లు ఉండాలని, గత ఎన్నికల సందర్భంగా దేశవ్యాప్తంగా జరిగిన సంఘటనలను పరిశీలించి మన దగ్గర ఎటువంటి తప్పులు పునరావృతం కాకుండా చూసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.సమావేశంలో పాల్గొన్న లిడిసిపి ఎం.చేతన మాట్లాడుతూ,లి ఎన్నికల విధులు నిర్వహించే సమయంలో నియమ నిబంధనలు, మన పాత్రపై అధికారులకు పట్టు ఉండాలని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చినప్పటి నుంచి స్టాటిక్ సర్వెలెన్స్ బృందాలు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు విధులు ప్రారంభిస్తాయని అన్నారు. ఎన్నికల సందర్భంగా నిర్వహించే తనిఖీలలో ప్రజలతో మర్యాదగా ప్రవర్తించాలని, విధి నిర్వహణలో ఎటువంటి అలసత్వం వహించవద్దని, రాబోయే వేసవి కాలం దృష్ట్యా విధి నిర్వహణ చేసే ఉద్యోగులు తగు జాగ్రత్తలు పాటించాలని , ఎక్కువగా మంచినీరు తాగి ఎప్పటికప్పుడు మన శరీరాన్ని హైడ్రేట్ చేసుకోవాలని ఆమె సూచించారు.అనంతరం ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారుల పాత్ర, స్టాటిక్ సర్వేలెన్స్ బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాల విధులను వివరిస్తూ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు సి.హెచ్. మధు మోహన్, హనుమా నాయక్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, సంబంధిత తహసిల్దార్లు, సంభందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ ఎస్సై రఘుపతిని మర్యాదపూర్వకంగా కలిసిన నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు



**వరంగల్ జిల్లా/ ఖానాపురం మండలం / మార్చి 6 అక్షరం న్యూస్./**

నూతన ఎస్ఐ రఘుపతి ని మర్యాదపూర్వగా కలిసి శాలువాతో సత్కరించి పుష్ప గుచ్చం అందజేసిన నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల ఇంద్రదేవ్ ఈ కార్యక్రమంలో తెలంగాణ యూత్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రూపిక శ్రవణ్ కుమార్ కీసరి అజయ్ కుమార్ ఖానాపురం మండలం యూత్ వైస్ ప్రెసిడెంట్ పల్స ప్రశాంత్,మహ్మద్ నజీర్,కుక్కల శంకర్ నగరబోయిన మహేష్ మొలకల మురారి, దేశి సాయి పటేల్, జడల రాహుల్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## గౌడ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో 10 న మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు ఆత్మీయ సన్మానం

కరీంనగర్ వి కన్వెన్షన్ హోల్ లో ఆత్మీయ సమ్మేళనం.
రాజకీయాలకు అతీతంగా కుల బాంధవులు తరలిరండి.
గౌడ ఐక్యవేదిక సంఘాల ప్రతినిధులు.



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 6/అక్షరం న్యూస్:**

అంచలంచలుగా ఎన్నో పదవులు పొంది కష్టపడి పైకి దిగిన బిసి ముద్దుబిడ్డ గౌడ జాతి ముద్దుబిడ్డ బలహీన వర్గాల ఆశాజ్యోతి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఈ నెల 10న కరీంనగర్ కన్వెన్షన్ హోల్ లో గౌడ సోదరుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసినట్లు రాజక పార్టీలకు అతీతంగా గౌడ కుల బాంధవులందరూ అధిక మొత్తంలో తరలిరావాలని ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా గౌడ సంఘాల ఐక్యవేదిక నాయకులు హనుమంతు గౌడ్ కోట రవికుమార్ గౌడ్లు తెలిపారు బుధవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కుల బంధువుల కోసం నైతిక విలువలతో సేవా దృక్పథంతో పనిచేస్తున్న అందరికీ ఆదర్శవంతుడిగా ఉన్నా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ని ఘనంగా సన్మానించాలని నిర్ణయించడం జరిగిందని ఈ ఆత్మీయ సన్మానానికి గౌడ కుల బంధువులందరూ తరలిరావాలని వారు కోరారు ఈ విలేకరుల సమావేశంలో గౌడ సంఘాల ఐక్యవేదిక నాయకులు సింగం సత్తయ్య గౌడ్ మండల రమేష్ గౌడ్ వంగ శ్రీనివాస్ గౌడ్ మురళి గౌడ్ కోలా లక్ష్మణ్ గౌడ్ పొన్నం విజయ్ కుమార్ గౌడ్ 360 న్యూస్ ఛానల్ ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ బండ రాము గౌడ్ సీనియర్ జర్నలిస్ట్ పైడిపల్లి రామ్మూర్తి గౌడ్ నాగభూషణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## భూములను ఉచితంగా క్రమబద్ధీకరణ చేయుటలో కాంగ్రెస్ ప్రభుత్వం మొండి వైఖరి

**వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్/ మార్చి 6 అక్షరం న్యూస్**

కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల మీద వహిస్తున్న మొండి వైఖరికి నిరసనగా.నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు.పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం నందు నిరసన వ్యక్తం చేసి మున్సిపల్ అధికారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకట్ నారాయణ గౌడ్ మాట్లాడుతూ:ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ, మేము అధికారంలోకి వస్తే నో " ఎల్ఆర్ఎస్ " అని వాగ్దానం చేసి, అధికారంలోకి రావడం జరిగింది.ఇచ్చిన వాగ్దానాన్ని తుంగలో తొక్కేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.గత ప్రభుత్వ హయాంలో నామమాత్రపు ఫీజు తో ఎల్ ఆర్ ఎస్ కట్టి క్రమబద్ధికరించుకోవాలని దరఖాస్తులు ఆహ్వానిస్తే 25 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు.. దీన్ని ఆనాడు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు కోర్టులో కేసు వేసి ఆపినారుఇప్పుడు అధికారంలోకి రాగానే మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారం మోపుతూ 2024 మార్చి 31 లోపు ఎల్ ఆర్ ఎస్ కట్టాలని ఒత్తిడి తీసుకొని రావడం జరుగుతుంది.ఈ విషయాన్ని బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలియజేస్తూ..ఇచ్చిన మాట ప్రకారం ఉచిత క్రమబద్ధీకరణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేసినారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకటరెడ్డి, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజ్,మున్సిపల్ కౌన్సిలర్స్ నాగిశెట్టీ పద్మ ప్రసాద్,దేవోజు తిరుమల సదానందం,గాదె రజిత చంద్రమౌళి, రామసహాయం శ్రీదేవి సుధాకర్ రెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి వెనుముద్దల శ్రీధర్ రెడ్డి ,బిఆర్ఎస్ పట్టణ పార్టీ నాయకులు రావుల సతీష్,బిరం నాగిరెడ్డి,పెండ్యాల యాదగిరి,చుక్క అనిల్ ,గంప రాజేశ్వర్ గౌడ్, సంపంగి సాలయ్య, పైసా ప్రవీణ్,పల్నాటి సాంబయ్య,దండిగా రమేష్,మంద ప్రసాద్,బండి రమేష్, కొల్లాపురం రాజేష్,పెరుమండ్ల రవి దెంచనాదుల సతీష్,పేరుమండ్ల



ప్రభాకర్,అలకుంట మురళి, ఓర్సు నాగరాజ్,రాపోలు వెంకటస్వామి,గొనెల కర్ణకర్, శ్రీనివాస్,పట్టణ మైనారిటీ ఉపాధ్యక్షులు ఎండీ అఫ్జల్ పాష,పట్టణ అధ్యక్షులు దేవోజు హేమంత్ తదితరులు పాల్గొన్నారు.


## యాదవ సంఘం కమిటీ హోల్ నిర్మాణానికి భూమిపూజ



**వరంగల్ జిల్లా/ ఖానాపురం మండలం/ మార్చ్ 6 అక్షరం న్యూస్/**

ఖానాపురం మండలంలోని రంగాపురం గ్రామంలో యాదవ సంఘం కమిటీ హోల్ నిర్మాణానికి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి సి డి యఫ్ నిధుల నుండి మంజూరు చేయడమైనది ఐదు లక్షల రూపాయలు మంజూరు చేశారు.రంగాపురం గ్రామంలో యాదవ సంఘం కమిటీ హోల్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలోబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్ మోహన్ రెడ్డి,ఖానాపురం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు ,మాజీ మండల పార్టీ అధ్యక్షులు వెంకట ప్రసాద్ రావు,సీనియర్ నాయకులు బొబ్బ సాగర్ రావు,ఖానాపురం మండల మైనార్టీ అధ్యక్షులు ముస్తఫా,కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు ఎలగందుల రాజు, కాంగ్రెస్ నాయకులు గుగులో కిషన్ నాయక్ ,రంగాపురం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు పెండ్లి కుమార్ ,మండల సీనియర్ నాయకులు కందుల ఉపేందర్, గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు జగ్గయ్య, గ్రామ ముఖ్య నాయకులు నరేష్,వెంకటేశ్వర్లు,గుగులోతు నరేష్,రాగంపేట్ గ్రామ పార్టీ అధ్యక్షులు కావటి రమేష్,కాంగ్రెస్ కార్యకర్తలు మరియు గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీఓ ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



**వరంగల్ జిల్లా/ ఖానాపురం మండలం/ మార్చి 6 అక్ష రం న్యూ స్/**

నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఖానాపురం ఎంపీడీఓ ను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్ మోహన్ రెడ్డి ఖానాపురం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛ%శీ% అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో నీటి ఎద్దడిని ఎదుర్కోవడానికి ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఖానాపురం కాంగ్రెస్ పార్టీ మైనారిటీ మండల అధ్యక్షులు ముస్తఫా,మండల యూత్ అధ్యక్షులు ఎలగందుల రాజు,మనబోతుల గడ్డ గ్రామ పార్టీ అధ్యక్షులు కామాలోద్దీన్, రాగంపేట కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు రమేష్, కావటి రమేష్, కాంగ్రెస్ మండల నాయకులు పెద్దమ్మ గడ్డ పల్నాటి శ్రీను,గుగులోతు కిషన్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక స్వాతంత్ర్యంతో అన్ని రంగాలలో మహిళాభివృద్ధి సాధ్యం

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి -06 అక్షరం న్యూస్**

మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యం సాధించినప్పుడే అన్ని రంగాలలో అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని టి.ఎన్.జి. ఓస్. ఆధ్వర్యంలో మహిళలకు నిర్వహించిన ఆటల పోటీలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి ప్రారంభించారుఈ సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకునేందుకు గల కారణాలను, లింగ సమానత్వం , మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందడానికి తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ చర్చించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి ప్రజాస్వామ్య దేశంలో మన హక్కులను పోరాడి సాధించుకోవాలని, గతంలో చేసిన పోరాటాల ఫలితంగా మహిళలకు నేడు చాలా రంగాలలో అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. నేటికీ మనలో మహిళల పట్ల కొంత చిన్న చూపు ఉందని, దానిని పూర్తిస్థాయిలో తొలగించాలంటే ఇంటి వద్ద నుంచి ప్రారంభం కావాలని, మన ఇంట్లో ఉన్న పిల్లలను లింగ బేధం లేకుండా వారికి ఆసక్తి ఉన్నరంగాలలో ఎదిగేందుకు అవకాశం కల్పించాలని, మన పిల్లలను మనం సమానంగా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఆడపిల్లలను సైతం మగపిల్లలతో సమానంగా క్రీడలు ఆడే అవకాశం, సైన్యంలో చేరే అవకాశం, చదువుకునే అవకాశం కల్పించాలని, మన ఇంట్లో పిల్లలకు సమాన అవకాశాలు ఉండేలా వాతావరణం నెలకొల్పాలని కలెక్టర్ సూచించారు. మన చిన్నతనంలో మనం ఏ అంశాలు కోల్పోయామో అవి మన పిల్లలు కోల్పోకుండా చూడాలని అన్నారు. మహిళలు ఆర్థికంగా స్వాతంత్ర్యం సంపాదించినప్పుడే మిగిలిన రంగాలలో అభివృద్ధి చెందుతారని, ఆర్థికంగా స్వతంత్రంగా ఉండటం చాలా కీలకమని, మన సంపాదన, మన ఖర్చులు, మన పెట్టుబడులపై మన నిర్ణయాలు తీసుకోవడం రావాలని, ఫైనాన్సియల్ మేనేజ్మెంట్ పై సైతం త్వరలో కలెక్టరేట్లో నిపుణులతో ఉద్యోగులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. అంతకుముందు మహిళా సాధికారత సాధన దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, అంతర్జాతీయ మహిళా దినోత్సవ చరిత్ర, సంబంధిత అంశాలను జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ పర్వీన్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షుడు బొంకూరి శంకర్, జిల్లా మహిళా సాధికారత కోఆర్డినేటర్ దయా అరుణ,సఖీ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ స్వప్న, సంబంధిత అధికారులు, మహిళా ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులను దూషించిన నాయకుడిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి

**పెద్దపల్లి ఎస్ఐకి ఫిర్యాదు చేసిన టియుడబ్ల్యూజే ఐజేయు ప్రతినిధులు**

**పెద్దపల్లి టౌన్ మార్చి 06 అక్షరం న్యూస్**

జర్నలిస్టులను దుర్భాషలాడుతూ సోషల్ మీడియాలో వీడియోను వైరల్ చేసిన ఒక దళిత నాయకుడి పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూజే ఐజేయు జర్నలిస్ట్ ప్రతినిధులు పెద్దపల్లి ఎస్ఐకి బుధవారం ఫిర్యాదు చేశారు ఈనెల 4వ తేదీన పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మాదిగ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన డప్పు చాటింపు వార్తలను బాగా కవర్ చేయలేదనే అక్కస్సుతో అదే సామాజిక వర్గానికి చెందిన కాంపెల్లి ప్రభాకర్ ఈనెల 5వ తేదీన జర్నలిస్టులను దుర్భాషలాడుతూ మాదిగ చైతన్య వేదిక వాట్స్ ఆప్ గ్రూపులో పోస్ట్ చేశాడు ఆ వీడియో క్రమంగా ఇతర గ్రూపుల్లోను వైరల్ అయింది జర్నలిస్టులను అవమానపరిచే విధంగా తీవ్రంగా దుర్భాషలాడుతూ వీడియో వైరల్ చేసిన నాయకుడిపై గ్రూప్ అడ్మిన్మపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా శాఖ ఆధ్వర్యంలో దాడుల నివారణ కమిటీ కన్వీనర్ సిపెల్లి రాజేశం ఎస్సై మల్లేష్ కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు%ఎ%ఆయన వెంట జిల్లా అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ జిల్లా సహాయ కార్యదర్శి జక్కని సత్యనారాయణ పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చింతకింది చంద్ర మొగిలి సాక్షి స్టాఫ్ రిపోర్టర్ గుడ్ల శ్రీనివాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్ నాగుల మల్యాల శివకోటయ్య చారి చేగొండ రవికుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కేకే మహేందర్ రెడ్డిపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఫైర్



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మార్చి-06(అక్షరం న్యూస్)

సిరిసిల్ల శాసనసభ్యులు కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిసిల్ల కాంగ్రెస్ ఇంచార్జ్ మహేందర్ రెడ్డి పై ఆ సభ్య పదజాలం ,అప్రజాస్వామిక వ్యాఖ్యలు వాడడం పై ముస్తాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి ఫైర్ అయ్యారు గురువారం మండల కేంద్రంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ నిన్న చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా ఖండించారు. మాకు కూడా మాట్లాడవచ్చునని రాజకీయపరంగా, క్రమశిక్షణతో సభ్యత పరంగా మాట్లాడాలి అన్నారు.. కేకే మహేందర్ రెడ్డి కి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక వ్యక్తిగత దూషణలకు పాల్పడుతున్నారని మండి పడ్డారు. ప్రజలందరూ మా వెంటే ఉన్నారని ప్రజలు మీరు చేస్తున్న వాటిని గమనిస్తున్నారన్నారు. దుబ్బాక రహదారి నిర్మాణం పై ప్రతిపక్ష హోదాలో కాంగ్రెస్ పార్టీ ఉన్నప్పుడు అనేకసార్లు పోరాటాలు చేసిందని ఈ పోరాటాల ఫలితంగానే రహదారి మంజూరు అయిందని వివరించారు. కానీ అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఖజానా ఖాళీ చేయడంతో నిధులు లేక రహదాన్ని నిర్మాణాన్ని నిలిపివేశారని మళ్లీ కాంగ్రెస్ హయాంలో రహదారి నిర్మాణాన్ని చేపడతామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్నటువంటి ఉద్యోగ నియామక పత్రాలు అప్పటి బీ ఆర్ ఎస్ వే అని కేటీఆర్ ప్రగల్భాలు పలుకుతున్నారని మండిపడ్డారు. మిడి మానేరు ను అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మిస్తే టిఆర్ఎస్ పార్టీ నిర్మించిందని చెప్పుకోలేదా అని ప్రశ్నించారు.. కాలేశ్వరం ప్రాజెక్టు పూర్తిగా విఫలమైందని మేడిగడ్డ పిల్లర్లు కుంగిపోతే దాని వైఫల్యం కప్పిపుచ్చుకోవడానికి మేడిగడ్డ, అన్నారం నీటిని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నీటిని సముద్రం పాలు చేసిందన్నారు .రైతు రుణమాఫీ అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం 2014 నుండి 2023 వరకు హామీ ఇచ్చింది కానీ ఎప్పుడు రుణమాఫీ చేసిన పాపాన పోలేదన్నారుఎం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో భాగంగా ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసి తీరుతుంది అన్నారు టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అన్ని రంగాల్లో ఒకవైపు గొర్రెలు బర్రెలు, చేపలు ఆరోగ్యశ్రీ చివరికి ముఖ్యమంత్రి సహాయ నిధి లో అవినీతికి బీఆర్ఎస్ ప్రభుత్వం పాల్పడిందని అదంతా కాంగ్రెస్ ప్రభుత్వం బయటకు తీస్తుందన్నారు. మిగులు బడ్జెట్ తో ఉన్న తెలంగాణను ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పుల ఊబిలోకి బీఆర్ఎస్ ప్రభుత్వం నెట్టి వేసిందని మండిపడ్డారు కేవలం పార్లమెంటరీ ఎన్నికల్లో గెలవడానికి కాంగ్రెస్ పార్టీపై బురద చల్లి కార్యక్రమాన్ని చేపడుతున్నారన్నారు. ఇష్టారీతిలో దూషణలకు దిగితే సహించది లేదని మండల కాంగ్రెస్ పార్టీ వక్షాన హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్న నేపథ్యంలో ప్రజలు హర్షిస్తూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు అనంతరం జడ్పిటిసి గుండం నరసయ్య మాట్లాడుతూ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ కాంగ్రెస్ పార్టీపై అవాక్కులు చవాక్కులు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు ప్రజలు అన్నీ గమనిస్తూనే ఉన్నారన్నారు ప్రజలు గమనించి మీ టిఆర్ఎస్ పార్టీని పక్కకు పెట్టారని దీనిని గుర్తుంచుకోవాలన్నారు పనికిరాని మాటలు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుండం నర్సయ్య ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్ పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు మాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు కలకొండ కిషన్ రావు జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాలకార్ శ్రీనివాస్ ఎస్సీ సెల్ బీసీ సెల్ మండల అధ్యక్షులు తలారి నర్సింలు శీల ప్రశాంత్ యూత్ కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు రంజాన్ నరేష్ తాళ్ల విజయ్ రెడ్డి సీనియర్ నాయకులు వెల్ముల రా%శీ% రెడ్డి ఉచ్చిడి బాల్ రెడ్డి ఎన్ ఎస్ యూ ఐ నాయకులు మిడిదొడ్డి భాను కదిరే సత్యం గౌడ్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## పదోన్నతి,బదిలీలు చెప్పట్టాలని స్వల్ప విరామములో ఉపాధ్యాయుల నిరసన



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మార్చి-06(అక్షరం న్యూస్)

తెలంగాణ సాంఘిక, గిరిజన సంక్షేమ పాఠశాల ,కళాశాల లో బుధవారం స్వల్ప విరామ సమయంలో 2018,2019 సంవత్సరంలో నియమితులైన ఉపాధ్యాయులు వారికి వెంటనే పదోన్నతి,బదిలీలు ఇవ్వాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ప్రిన్సిపాల్ కు వినతి పత్రం అందచేసారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2018,2019 సంవత్సరంలో బీసీ వెల్ఫేర్ సొసైటీలో నియమించబడిన ఉపాధ్యాయులకు రెండుసార్లు ప్రమోషన్లు , బదిలీలు పొందినారని తమకు ఒకసారి కూడా రాలేదని ఈ విషయంలో తమకు తీరని అన్యాయం జరిగిందని నిరసన తెలిపారు. ఈ విషయం పైన గతంలో చాలాసార్లు పై అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదని నేడు హైదరాబాదులో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమంలో రాష్ట్రంలో ఉన్న అన్ని పాఠశాలలో నుండి ఉపాధ్యాయులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జనగామ త్రిలింగేశ్వర ఆలయంలో భక్తులకు సకల సౌకర్యాలు

**మహాశివరాత్రి సందర్భంగా ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడండి.జనగామ త్రిలింగేశ్వరాలయ కమిటీకి సూచన. ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాగూర్.**







గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 6/అక్షరం న్యూస్:

జనగామ త్రిలింగేశ్వర స్వామి దయవల్ల మక్కా సింగ్ రాజ్ ఠాగూర్ ఎమ్మెల్యేగా గెలిచారని దేవుని దయవల్ల ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగిందని మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సకల సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నట్లు రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి ఠాగూర్ అన్నారు బుధవారం గోదావరిఖని సమీపంలోని జనగామ త్రిలింగేశ్వర ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రాచీన ప్రాముఖ్యత చరిత్ర కలిగిన త్రిలింగేశ్వర ఆలయం వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు సమకూర్చాలని ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఆదేశించిన నేపథ్యంలో తాను ముందుండి సహాయ సహకారాలు స్వయంగా పరిశీలిస్తున్నారని కనివిని ఎరుగని రీతిలో ఏర్పాట్లను ఘనంగా చేయాలని ఆమె నిర్వాహకులను ఆదేశించారు.భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు రుద్రపట్ల రమేష్ శర్మ మాట్లాడుతూ పరమ పవిత్రమైన గోదావరి నది సమీపంలోని కాకతీయుల కాలంలో వెలిసిన జనగామ (గోదావరిఖని పక్కన) గ్రామంలోని శ్రీశ్రీశ్రీ త్రిలింగ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఉదయం తెల్లవారుజామున ప్రత్యేక పూజలతో మేలుకొలుపు అర్ధరాత్రి లింగోద్భవన శివపార్వతుల కళ్యాణ మహోత్సవం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాటు చేశారు.సకాలంలో భక్తులు హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని అన్నదాన కార్యక్రమం కూడా జరుగుతుందని ఈ కార్యక్రమాలన్నింటికీ మంత్రి శ్రీధర్ బాబు సహకారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ఆయన సతీమణి మనాలి టాగూర్ స్వయంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం శ్రీ త్రిలింగ రాజరాజేశ్వర స్వామి మహా శివరాత్రి ఏర్పాట్ల పోస్టర్లు ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కవిత సరోజిని గంగా శ్రీనివాస్ దాతు శ్రీనివాస్ ఆలయ కమిటీ చైర్మన్ జనగామ నారాయణ ప్రధాన కార్యదర్శి శివ ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ లెక్చరర్ ఉద్యోగం సాధించిన నాగరాజుకు సన్మానం

### నేటి యువతకు ఆదర్శం నాగరాజు...





సూర్యపేట/ నేరేడుచర్ల/మార్చి 06(అక్షరం న్యూస్:-

సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీలోని శివాజీ నగర్ కు చెందిన ఇంజమూరి నాగరాజు గురుకుల జూనియర్ లెక్చరర్ కొలువు సాధించాడు. ఈ నేపథ్యంలో బుధవారం నేరేడుచర్ల మండల ఎం ఈ ఎఫ్ కమిటీ సభ్యులు నాగరాజును శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ... పేదింటిలో పుట్టి ఎన్నో అవరోదాలనుకష్టాలను జయించి జూనియర్ లెక్చరర్ గా కొలువు సాధించినందుకు చాలా ఆనందంగా ఉందని,నాగరాజు ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు బట్టు మధు. ఎం ఈ ఎఫ్ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు పగడాల శ్రీను, బీఎస్పీ నియోజకవర్గం ఇంచార్జి జిలకర రామస్వామి,కృష్ణయ్య,రాము, మచ్చ పేతురు,మల్లేపల్లి లక్ష్మయ్య, ఇంజమూరి వెంకట్,సోమయ్య, అమరారపు ప్రేమ్,పిట్ట వీరబాబు, సుధీర్,మచ్చ నరసింహ,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ భాషగా బండ బూతులే ...అన్ని పార్టీల నేతలు అదే తీరు



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మార్చి-06(అక్షరం న్యూస్)

పార్టీల నేతలు తిట్లు, బూతులనే రాజకీయ భాషగా మార్చుకున్నారు. ఒకరిని మించి ఒకరు భాషా ప్రావీణ్యం ప్రదర్శిస్తూ రాజకీయాలపై ప్రజల్లో అసహ్యం కలిగేలా చేస్తున్నారు. గతంలో రాజకీయాలు హుందాగా, ప్రజామోదం పొందేలా ఉండేవి. విమర్శ కేవలం పాలన పరమైన నిర్ణయాలకే పరిమితమయ్యేదిప్రజల్లో రాజకీయం అంటే సదభిప్రాయం ఉండేది. నాయకులు కూడా తమ పరిధి దాటకుండా హుందాగా నడుచుకునే వారు. కానీ ప్రస్తుతం నాయకులు సహనం కోల్పోతున్నారు. ఎక్కడ అధికారం చేజారుతుందోనని పాలక పక్షం, అధికారమే లక్ష్యంగా ప్రతిపక్షం తిట్ల దండకాన్ని ఎంచుకుంటున్నారు. విమర్శ వికృత రూపం దాలుస్తోంది. ఏ పార్టీ కి చెందిన వారు యినా రాజకీయ నాయకులు వాడే భాష పలుమార్లు చర్చనీయాంశమైంది. హుందాతనంగా వ్యవహరించాల్సిన వారు చాతగాని దద్దమ్మ, గాడిద కొడుకు, మగతనం, ఏంపీకడానికి, దుర్మార్గులు, బుట్టచోర్ గాళ్లు, చిల్లర గాళ్లు, కిరికిరిగాళ్లు, కిరాయిగాళ్లు, మెడను నాలుగు ముక్కలు చేస్తాం, ఆరు ముక్కలు అయితవు నా కొడకా, బేవకూఫ్, లంగమాటలు, కుక్కల కొడుకు, ఇజ్జత్ మానం ఉందా..,నాలుకలు చీరేస్తాం, తలకాయ లేనోడు వంటి పదాలను ప్రెస్‌మీట్‌లో అనడం సాధారణమైపోయింది. మరో వైపు తానేం తక్కువ కాదని చిల్లర నాయళ్లు, డఫర్ నాయకుళ్లరా, బఫున్ నాయకుళ్లరా, లుచ్చా, లఫుట్, లోఫర్ లు సన్నాసులు,ధగర్బజీలు.వెంట్రుక కూడా పికలేరు.అని వ్యాఖ్యనిస్తున్నారు.. ఆవేశ ప్రసంగాల్లో తరచూ చెప్పుతీసుకుని పండ్లు రాళ కొట్టాలే.., సిగ్గు, శరం, చీము, నెత్తురు ఉందా.., సన్నాసి నా కొడకా, బొందపెట్టాలి వంటి పదాలను వాడు తున్నారు..ఇంకో పార్టీ నాయకులు ఏం పీకినవ్, వీపంతా సాఫ్ చేస్తం, బ్రోకర్, తాగుబోతు, తొక్కుతం, పొట్టు పొట్టు కొడతం, ఉరికిస్తం వంటి పదాలు తరచూ వాడుతున్నారు. విమర్శకు ప్రతి విమర్శ చేయడం అలా ఉంచితే నువ్వు తిడితే నేను తిడతా అంటున్నారు నేతలు. నీదేం భాష అంటే మీరు నేర్పిందే కదా అంటున్నారు. ప్రస్తుతం రాజకీయం మూడు తిట్లు, ఆరు బూతులు అన్నట్లు సాగుతోంది.

## నాసిరకం మందులు విక్రయిస్తున్న మెడికల్ షాపులపై చర్యలు తీసుకోవాలి..

**అఖిల భారత యువజన సమాఖ్య సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను ఉద్ఘాటన**



సూర్యాపేట/నేరేడుచర్ల/మార్చి 06 (అక్షరం న్యూస్):-

జిల్లా వ్యాప్తంగా నాసిరకం మందులు విక్రయిస్తున్న మెడికల్ షాపులు, మరియు క్లినిక్ లు నిర్వహిస్తున్న వారిపై డ్రగ్ కంట్రోల్ అడ్మిస్ట్రేషన్ అధికారులు తక్షణమే తనిఖీలు నిర్వహించాలి. అఖిల భారత యువజన సమాఖ్య సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను బుధవారం తెలియజేశారు. నాసిరకం మందులు విక్రయిస్తున్న మెడికల్ షాపులు, క్లినిక్ లపై చర్యలు తీసుకోవాలని,అనధికారికంగా నిర్వహిస్తున్న మెడికల్ యాజమాన్యం వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, నిబంధనలకు విరుద్ధంగా యాంటీబయోటిక్స్ ఇంజక్షన్ లను విచ్చలవిడిగా విక్రయిస్తున్నారని, అవసరానికి మించి యాంటీబయోటిక్స్ వాడటం వల్ల ప్రజలు కొత్త జబ్బులకు గురికావాల్సి వస్తుందని కావునా మందుల షాపుల మెడికల్ మాఫియాపై డ్రగ్ కంట్రోల్ అడ్మిస్ట్రేషన్ పై అధికార యంత్రాంగం ఉక్కుపాదం మోపాలని, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఏ ఐ వై ఎఫ్ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు.

## కన్నుల పండువుగా శ్రీ మల్లిఖార్జున స్వామి,-కేతమ్మ,మ్యాడలమ్మ దేవాలయ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం

రాజన్న సిరిసిల్ల/ముస్తా బాద్/మార్చి-06(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండలంలోని తెర్లు మద్ది గ్రామం లో ఆధ్యాత్మికశోభను సంతరించుకుంది గాయత్రి గుట్ట పై శ్రీ మల్లిఖార్జున స్వామి,-కేతమ్మ,మ్యాడలమ్మ దేవాలయ స్థిర ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమము బుధవారం అత్యంత భక్తిశ్రద్ధల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు, హోమాల అనంతరం ఉదయం 10-45 గంటలకు విగ్రహ ప్రతిష్టా మహోత్సవాన్ని పూర్తిచేశారు.అంతకు ముందు ఆలయంలో విఘ్నేశ్వర పూజ, పుణ్యవచన, పీఠార్చనలు, రత్నన్యాసం, జలాదివాసంతో పాటు రకరకాల పూజలు జరిపారు. బుధవారం ఉదయం పూజ హోమము,గర్భ న్యాసం,యంత్ర ప్రతిష్ట,విగ్రహ ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట పూర్ణ హుతి కుంభాభిషేకం పూజ ఋత్విక్ న్యాసం.వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు ప్రతిష్టా మహోత్సవాల్లో భాగంగా మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ కృష్ణ యాదవ సంఘము సభ్యులు మాట్లాడుతూ ఈ నెలతేదీ 12,13,14 తేదీలలో శ్రీ మల్లికార్జున స్వామి -కేతమ్మ,మ్యాడలమ్మ, మునిరాజు రేణుక (ఎల్లమ్మ) కల్యాణ వేడుకలు జరుగుతాయి అని తెలిపారు.తేదీ 12 మంగళవారం రోజున పోచమ్మ బోనాలు,జోగు తిరుగుట,లంద కార్యక్రమం, తేదీ 13 బుధవారం రోజున గంగ బోనం, గంపలు ఎదురుకచ్చుట,పుట్ట బంగారం తెచ్చుట,మైల పాలు తీయుట,లగ్నం పట్నం జరుగునని తెలిపారు. తేదీ 14 గురువారం రోజున నాగ వెల్లి పట్నం,ఒగ్గు కథ,ఒడి బియ్యం పోయుట,అగ్ని గుండాలు.అన్నదాన కార్యక్రమం కొనసాగునని తెలిపారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణ యాదవ సంఘం కుటుంబ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు



## సోమప్ప ఆలయ కమిటీ చైర్మెన్ గా చిత్తనూరి సత్యనారాయణ...

### -సోమప్ప ఆలయ నూతన కమిటీ నియామకం



సూర్యాపేట/నేరేడుచర్ల/మార్చి 06 (అక్షరం న్యూస్):-

నేరేడుచర్ల మండలంలోని సోమవరం గ్రామపంచాయతీ పరిధిలోని చారిత్రాత్మక సోమప్ప దేవాలయ నూతన కమిటీని నియమిస్తూ దేవాదాయ ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు, ఆలయ కమిటీ చైర్మెన్ గా నేరేడుచర్లకు చెందిన చిత్తనూరి సత్యనారాయణ, వైస్ చైర్మన్ గా లొడంగి లక్ష్మయ్య, కమిటీ సభ్యులుగా మాలోత్ బాలమణి ,పగిడిమర్రి సోములు , పెండం సైదులు,ఆలయ పూజారి ఇరువంటి శ్రీనివాస శాస్త్రిలను నియమించారు, ఈ సందర్భంగా చిత్తనూరు సత్యనారాయణ మాట్లాడుతూ ఆలయ కమిటీ చైర్మన్ గా సోమప్ప ఆలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని భక్తులకు కావలసిన మెరుగైన సౌకర్యాల కల్పనకు పాటుపడతానన్నారు, తన నియామకానికి సహకరించిన రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖమంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు నలమాద పద్మావతి, నేరేడుచర్ల మండల ,పట్టణ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి, నూకల సందీప్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట రామారావు, జడ్పిటిసి రాపోలు నరసయ్య, నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, వైస్ చైర్మన్ అలక సరిత సైదిరెడ్డి లతోపాటు కాంగ్రెస్ పార్టీ పట్టణ మరియు మండల ప్రజాప్రతినిధులు మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు,

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మార్చి 6: లయన్స్ క్లబ్ సీనియర్ నాయకులు శ్యామిశెట్టి శంకరయ్య, కూరెళ్ళి ఉపేందర్ ల పెళ్లిరోజు వేడుకలను మండల కేంద్రంలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేం ద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం శంకరయ్య, ఉపేందర్ మాట్లాడుతూ పెళ్లిరోజుతోపాటు పుట్టినరోజు సందర్భంగా ప్రతి ఒక్కరు. పేదలకు ఏదో రూపంలో ఉద్దేశంతో పండ్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. మునుముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడనున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు



## రోడ్డు విస్తరణ పనులు పరితగతిన పూర్తి చేయాలి

- పనులకు ప్రజలు సహకరించాలి...
- శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్



మహబూబాబాద్, బ్యూరో అక్షరం న్యూస్ మార్చి 6.

రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, పనులకు ప్రజలు సహకరించాలని శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్ తెలిపారు. బుధవారం పట్టణంలోని నెహ్రూ సెంటర్ పత్తిపాక మెయిన్ రోడ్డులో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్ పురపాలక సంఘ చైర్మన్ వైద్యులు పాల్వాయి రాంమోహన్ రెడ్డితో కలిసి పనులను పరిశీలించి ఇంజనీర్ అధికారులకు సూచనలు చేసారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ పత్తిపాక రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు, కాంటాక్టకు సూచించారు. వారి వెంట %ణజు% ఉపేందర్ , స్థానిక వార్డు కౌన్సిలర్ బోనగిరి గోపిరత్నం గంగాధర్, మున్సిపల్ సిబ్బంది, కాంట్రాక్టర్లు తదితరులు ఉన్నారు.

## వేసవికాలంలో మంచినీటి ఎద్దడి లేకుండా ఎమ్మెల్యే తగిన చర్యలు తీసుకోవాలి




మహబూబాబాద్ బ్యూరోఅక్షరం న్యూస్ మార్చి 6

వేసవికాలంలో పట్టణంలో మంచినీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోరని పురపాలక సంఘ కౌన్సిలర్ తాజా మాజీ పురపాలక సంఘ వైస్ చైర్మన్ ఎండి ఫరీద్ కోరారు. బుధవారం ఒక ప్రకటనలో తెలియజేస్తూ వేసవికాలం ప్రారంభమైన స్థితిలో మానుకోట పట్టణ ప్రజలకు నీటి ఎద్దడి సమస్య రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని,గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 9 సంవత్సరాల పాటు ఆనాటి మానుకోట ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ చొరవతో మహబూబాబాద్ పట్టణ ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా పాలేరు రిజర్వాయర్ నుంచి మంచినీటిని అందించడం జరిగిందని అయితే ప్రస్తుతం పాలేరు నీళ్లు పట్టణానికి అందడం లేదని వారు పేర్కొన్నారు. దీనితో పట్టణ ప్రజలు ఈ వేసవి కాలంలో తీవ్రమైన నీటి సమస్యను ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని కావున %మీాూ% మురళి నాయక్ తక్షణమే స్పందించి, మంత్రులతో ప్రభుత్వంతో మాట్లాడి పాలేరు నీటిని పట్టడానికి అందించి ప్రజలకు మంచినీటి సమస్య ఎదురు కాకుండా చూడాలని కోరారు.

## శివార్చనలో స్థానిక కళాకారులకు అవకాశం కల్పించండి...!

- వేములవాడ స్థానికుడు ఎల్ల పోచెట్టి.



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మార్చ్ – 06 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో జరగబోయే మహాశివరాత్రి జాతరను పురస్కరించుకొని శివార్చన కార్యక్రమంలో స్థానిక కళాకారులకు ప్రాధాన్యం కల్పించాలని కోరుతూ నృత్య కళానికేతన్ సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు వినతి పత్రాన్ని అందజేశారు. శివార్చనలో స్థానికులకు అవకాశం కల్పించడం వల్ల స్థానికంగా ఉన్న కళాకారులకు గుర్తింపు లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఎల్ల పోశెట్టి బొడ్డు రాములు, సామనపల్లి శ్రీనివాస్, వరాల దేవయ్య, పడిగల స్వప్న, గౌతమి, వర్ష, తదితరులు ఉన్నారు.

## మంచినీటి సమస్య తలెత్తకుండా చర్యలు

- సమన్వయంతో పనిచేసి సమస్య పరిష్కారం...
- పురపాలక సంఘ చైర్మన్ వైద్యులు పాల్వాయి రామ్మోహన్ రెడ్డి



మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ మార్చి 6. పట్టణంలో మంచినీటి సమస్య తలెత్తకుండా సమన్వయంతో పనిచేసి చర్యలు తీసుకున్నట్లు పురపాలక సంఘ చైర్మన్ వైద్యులు పాల్వాయి రామ్మోహన్ రెడ్డి బుధవారం పట్టణం శివారులోని ఏటి గడ్డ తండా వద్ద గల ఫిల్టర్ బెడ్ ను పురపాక సంఘ చైర్మన్ వైద్యులు పాల్వాయి రామ్మోహన్ రెడ్డి కమిషనర్ నోముల రవీందర్ యాదవ్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఫిల్టర్ బెడ్ లో నీటి శుద్ధికరణ కేంద్రాన్ని మరియు పనులను పరిశీలించి సూచనలు చేశారు. వారి వెంట %ణజు% ఉపేందర్ , %ూజు% సురేష్ , నీటి సరఫరా సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన బొడ్డు వెంకటేశ్వరరావు, రామ్ లక్ష్మణ్...



ఖమ్మం/ తల్లాడ మార్చి 6 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ను తెలంగాణ ఉద్యమ నాయకులు బొడ్డు వెంకటేశ్వరరావు, బొడ్డు రామ్ లక్ష్మణ్ సోదరులు సన్మానించారు. బుధవారం తల్లాడ మండలంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల నిమిత్తం తల్లాడకు వచ్చిన ఎమ్మెల్యేను వారు శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా సన్మానించినట్లు తెలిపారు. సన్మానించిన వారిలో నాయకులు అనుమల కృష్ణ కూడా ఉన్నారు.

## ఎంపీ వద్దిరాజును సత్కరించిన రాజ్యసభ సభ్యులు బండి..



ఖమ్మం/ తల్లాడ మార్చి 6 (అక్షరంన్యూస్)

రాజ్యసభకు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికైన వద్దిరాజు రవిచంద్రను సహచర సభ్యులు డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి సత్కరించారు.ఎంపీ రవిచంద్రను బుధవారం రాత్రి హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని ఆయన నివాసంలో

డాక్టర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.అలాగే, ఎంపీ వద్దిరాజుకు ఆర్టీసీ మాజీ ఛైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్,బీఆర్ఎస్ నాయకులు గాలి అనిల్ కుమార్ లు శుభాకాంక్షలు చెప్పారు.

## తహశీల్దార్ కార్యాలయంకు తాళం




వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:– ఎండపల్లి మండల తాసిల్దార్ కార్యాలయానికి బుధవారం బిల్డింగ్ యజమాని తాళం వేశాడు 14 నెలల నుంచి 36వేల పెండింగ్ లో ఉందని భవన యజమాని రాయుళ్ల భూమేష్ ఆందోళన వ్యక్తం చేశాడు. విధులకు వచ్చిన సిబ్బంది గంటసేపు ఆఫీసు ముందు వేచి చూడాల్సిన పరిస్థితి వచ్చింది.స్థానిక ఎంపిటిసి బషీర్ బిల్డింగ్ ఓనర్ కు అద్దె ఇప్పిస్తానని నచ్చజెప్పడంతో తిరిగి తాసిల్దార్ కార్యాలయం తాళం తీశాడు.

## బోదకాలు వ్యాధిగ్రస్తులకు రక్తపూతల సేకరణ కార్యక్రమం..



ఖమ్మం/ తల్లాడ మార్చి 6 (అక్షరంన్యూస్)

తల్లాడలో వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్ ఆధ్వర్యంలో బోదకాలు వ్యాధిగ్రస్తుల గుర్తింపు కోసం రక్త పూతల సేకరణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. బోదకాలు వ్యాధి క్రిములు మనిషి శరీరంలోని రక్తనాళాలలో ఉండి రక్త ప్రసరణ సమయంలో అడ్డంకులు సృష్టించడం వల్ల ఆ యొక్క ప్రాంతము నీరు చేరి లావుగా అవుతుందనీ, దీనివల్ల ప్రజలు దీర్ఘకాలిక ఇబ్బందులు పడవలసి ఉంటుందన్నారు. జాతీయ ఫైలేరియా వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో ఖమ్మం జిల్లాలోని 12 గ్రామాలలో రాత్రిపూట పట్టణంలో సేకరణ కార్యక్రమం జరుగుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ పెద్ద పుల్లయ్య, ల్యాబ్ టెక్నీషియన్స్ కృష్ణ, ప్రభాకర్ రెడ్డి, సంజయ్, సురేష్, అమృత రాజు, ఏఎన్ఎంలు నిర్మల, సునీత, త్రివేణి, అన్నపూర్ణ, ఆశా కార్యకర్తలు నాగవేణి, విజయలక్ష్మి, నీలిమ, తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి..

హుస్నాబాద్ /సిద్దిపేట మార్చి 06(అక్షరం న్యూస్ )




హుస్నాబాద్ పట్టణ మరియు హుస్నాబాద్ మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మాజీ శాసనసభ్యులు సతీష్ కుమార్ హాజరై, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 12 వ తేదీన కరీంనగర్ జిల్లా కేంద్రం ఎస్ ఆర్ ఆర్ గ్రౌండ్స్ లో జరిగే పార్లమెంట్ ఎన్నికల శంఖారావ సభ కు హుస్నాబాద్ నియోజకవర్గం నుండి అన్ని మండలాల నుండి అధిక సంఖ్యలో తరలించాలని భారత రాష్ట్ర సమితి ముఖ్య నాయకులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## మణికంఠ కిరాణం, జనరల్ స్టోర్స్ ను ప్రారంభించిన వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ సీతారాములు

ఖమ్మం/ వైరా మార్చి 6 (అక్షరంన్యూస్)



వైరా మున్సిపాలిటీ పరిధిలో గల 13 వ వార్డ్ లో ఎంపీడీవో కార్యాలయం సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన మణికంఠ కిరాణం, జనరల్ స్టోర్స్ ను వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల వినియోగదారులకు నమ్మకమైన నాణ్యమైన వస్తువులను అమ్మకాలు చేపట్టి దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ప్రజలు, ముళ్లపాటి యువజన నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత చదువులు చదివి దేశ అభివృద్ధికి పాటుపడాలి..పువ్వాళ్ళ దుర్గాప్రసాద్



ఖమ్మం/ వైరా మార్చి 6 (అక్షరంన్యూస్)

విద్యార్థులు ఉన్నత చదువులు చదివి దేశ అభివృద్ధికి పాటుపడాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ అన్నారు.ఖమ్మం జిల్లా వైరా సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో పూర్వ విద్యార్థిని కల్పన చౌదరి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొల్లి ఫౌండేషన్ను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ మున్సిపల్ చైర్మన్ జైపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి దేశ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దటమే కొల్లి ఫౌండేషన్ లక్ష్యం అని అన్నారు నేటి సమాజంలో చదువు ఎంతో విలువైనదని విద్య ద్వారానే ఎంతటి లక్ష్యాన్ని అయినా సాధించవచ్చు అని అన్నారు.కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉన్నత చదువులు స్కిల్ డెవలప్మెంట్ పై అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామని సంస్థ నిర్వాహకరాలు కొల్లి కల్పన చౌదరి తెలిపారు. తను చదువుకున్న పాఠశాలలో పూర్వ విద్యార్థిగా తమ సంస్థను ప్రారంభించడం ఆనందంగా ఉందని అన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని కోరారు. వైరా మున్సిపల్ చైర్మన్ జైపాల్, పాఠశాల ప్రిన్సిపాల్ విజయ కుమారి, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్పనా చౌదరి, కార్యవర్గ సభ్యులు మూడు సురేష్, సత్యం, కాంగ్రెస్ పార్టీ నాయకులు నూతి సత్యనారాయణ, వడ్డే నారాయణరావు, సేలం వెంకట నర్సిరెడ్డి, బత్తుల గీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అధికారం పోయాక పిచ్చికుక్కల మాట్లాడుతున్న కేటీఆర్



రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ మార్చ్ 6 (అక్షరం న్యూస్):

కేటీఆర్ అధికారం కోల్పోయాక పిచ్చుకుక్కలాగా మాట్లాడుతున్నాడని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోగానే కేటీఆర్ పిచ్చికుక్కల మాట్లాడుతున్నాడని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఏక్ నాథ్ సిండే అని వరి కోత సమయంలో తుపాకి రాముడు బిచ్చగాడి లాగా వచ్చినట్లు ఎన్నికల సమయంలో పిచ్చి కూతలు కోస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు తెలంగాణ ప్రజల బ్రతుకులు మారతాయని మొదటిసారిగా బిఆర్ఎస్ పార్టీని గెలిపించారు. రెండవసారి కూడా అధికారం కట్టబెడితే కుల అహంకారంతో అధికార మదముతో ప్రశ్నించే గొంతులను నొక్కుతూ ప్రతిపక్షాలను విలేకరులను ఇష్టమున్నట్టు బూతులు తిడుతూ అక్రమ కేసులు పెట్టించినాడాని మరియు తెలంగాణ ప్రజలను నట్టేట ముంచి తెలంగాణ రాష్ట్రాన్ని ఏడు లక్షల కోట్ల రూపాయలు అప్పుల్లో ముంచేశాడని దుయ్యబట్టారు. కేటీఆర్ కెసిఆర్ వాడే భాష కల్వకుంట్ల కుటుంబానికే చెల్లిందని అన్నారు. విద్యార్థుల బలిదానంతో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఏర్పాటు చేస్తే తెలంగాణలో దోచుకున్నది మీరు కాదా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు మేల్కొని రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని నీకు రేవంత్ రెడ్డికి నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉన్నదని ఆయన కాలి గోటికి కూడా సరిపోవని ఎద్దేవ చేశారు. పద్మశాలీల బతుకమ్మ చీరల బకాయిలపై అసెంబ్లీలో ఎందుకు మాట్లాడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు మీ నాయన కెసిఆర్ లేకపోతే నీ జీవితం ఎక్కడిది అని అన్నారు. ఇప్పటికైనా కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు. లేకుంటే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు చిత్తు చిత్తుగా ఓడించి అడ్రస్ లేకుండా చేస్తారని అన్నారు.

# నల్లగొండలో ఆలయ నూతన కార్యవరం ప్రమాణ స్వీకారోత్సవం...



కరీంనగర్, తిమ్మాపూర్, మార్చి 06 (అక్షరం న్యూస్)

తిమ్మాపూర్ మండలం నల్లగొండ శ్రీ సీతారామ సహిత లక్ష్మీనృసింహ స్వామి ఆలయ ప్రాంగణంలో బుధవారం నూతన ఆలయ కమిటీ కార్యవర్గ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనా రాయణ హాజరైనారు. ఆలయ కమిటీ చైర్మన్ గా బండారుపల్లి లక్ష్మన్ తో పాటు పలువురు పాలకవర్గం సభ్యులు గా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ...గత ప్రభుత్వ పాలనలో ఆక్రమణకు గురైన దేవాలయ భూములను తిరిగి దేవాలయానికి చెందే విధంగా కృషి చేస్తానన్నారు. దేవాలయ భూములను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవడానికి వెనుకాడేది లేదని, దేవాలయాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, కమిటీ పాలకవర్గ%శీ% అధ్యక్షులు, సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ ను ఎలాంటి చార్జీలు లేకుండా అమలు చేయాలి

**-హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్.**



హుస్నాబాద్ /సిద్దిపేట మార్చి 06(అక్షరం న్యూస్ )

ఎల్ఆర్ఎస్ ను ఎలాంటి చార్జీలు లేకుండా అమలు చేయాలని హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ డిమాండ్ చేశారు.బారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో హుస్నాబాద్ లోని అంబేద్కర్ చౌరస్తా లో బుధవారం రోజున ఎల్ఆర్ఎస్ మీద కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ధోరణికి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ

ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న 25.44 లక్షల కుటుంబాలకు లబ్ధి జరిగేలా ఎల్ఆర్ఎస్ ను ఎలాంటి చార్జీలు లేకుండా అమలు చేయాలని హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో గెలవడం కోసం అడ్డగోలుగా ఇచ్చిన హామీలన్నింటిని తప్పకుండా అమలు చేయాలని సతీష్ కుమార్ డిమాండ్ చేశారు.అధికారంలో లేనప్పుడు ఒక తీరుగా అధికారంలో ఉన్నప్పుడు మరొక తీరుగా మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నేతలు, మంత్రుల వైఖరి పైన మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ మండిపడ్డారు. హుస్నాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు,పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తడి చెత్త, పొడి చెత్త పై అవగాహన మరియు చెత్త బుట్టల పంపిణీ..



హుస్నాబాద్ /సిద్దిపేట మార్చి 06(అక్షరం న్యూస్ ) హుస్నాబాద్ పట్టణం 19వ వార్డు లో ప్రతి ఇంటికి చెత్త బుట్టలను వార్డు కౌన్సిలర్ పంపిణీ చేశారు. అనంతరం వార్డ్ కౌన్సిలర్ తడి చెత్త పొడి చెత్త వేరు వేరు సేకరించేందుకు చెత్త బుట్టలను వినియోగించాలనీ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మున్సిపల్ ఛైర్పర్సన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ ఛైర్పర్సన్ అయిలేని అనిత ,19వార్డు కౌన్సిలర్ బొజ్జ హరీష్,10వ వార్డు కౌన్సిలర్ గోవింద్ రవి,11వ వార్డు కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్ , వార్డు అధ్యక్షులు గడిపే కొమురయ్య, వార్డు ఆర్పీ,మున్సిపల్ అధికారులు, ముఖ్య నాయకులు మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత లేకుండా మానవ అభివృద్ధి అసంపూర్ణమైనది..



హుస్నాబాద్ /సిద్దిపేట మార్చి 06(అక్షరం న్యూస్ ) సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో నారి శక్తి వందన్ కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాల మహిళలు, సోదరీమణులు పాల్గొని ప్రధాని మోడీ వీడియో కాన్ఫరెన్స్ సందేశాన్ని వీక్షించారు. మహిళా సాధికారత లేకుండా మానవ అభివృద్ధి అసంపూర్ణమైనదనే ఉద్దేశంతో మహిళలకు అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రధాని మోడీ ప్రారంభించారని హుస్నాబాద్ బిజెపి పట్టణ అధ్యక్షుడు కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్ తెలిపారు. ప్రధానమంత్రి ముద్ర యోజన, ప్రధానమంత్రి జన్ ధన్ యోజన, ఆవాస్ యోజన, సుకన్య సమృద్ధి యోజన, ఉజ్వల యోజన, పోషణ అభియాన్, నారి శక్తి వందన్ చట్టం, జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ ద్వారా అనేకమంది మహిళలు లబ్ధి పొందినట్లు పేర్కొన్నారు. డ్రోన్ దీదీ కార్యక్రమంతో స్వయం సహాయక సంఘాల మహిళలకు రోడ్లు అందించబడ్డాయని, మహిళల అభివృద్ధి లక్ష్యంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

# కళ్యాణం కమనీయం భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణం





**కనుల పండుగ స్వామి వారి కళ్యాణం**

ఓదెల/ పెద్దపల్లి మార్చి 06(అక్షరం న్యూస్) బుధవారం ఓదెల భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం రంగ రంగ వైభవంగా నిర్వహించారు స్వామివారి కల్యాణానికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సతీమణి చింతకుంట పావని ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామివారి కల్యాణానికి పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించారు

. స్థానిక వివరాలకు వెళ్తే

జిల్లాలోని అతి పెద్ద శైవ పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా బుధవారం ఆలయంలో ఉదయం నుండి అనేక పూజ కార్యక్రమాలు బలిహార అన్న దృష్టి కుంభోత్సవం స్థాపిత మంట పారాధన అగ్ని ప్రతిష్ట రుద్రహవనం మొదలగు పూజ కార్యక్రమాలు నిర్వహించి శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండగ నిర్వహించినారు స్వామి వారికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సతీమణి చింతకుంట పావని స్వామివారి కల్యాణానికి పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు అందజేశారు ఎమ్మెల్యే సతీమణి చింతకుంట పావనికి ఆలయ అధికారులు ఆలయ కమిటీ సభ్యులు నాయకులు స్వాగతం పలికినారు శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి కళ్యాణం ఆలయ ప్రధాన అర్చకులు ధూపం వీరభద్రయ్య తోపాటు వేద పండితుల మధ్యలో కన్నుల పండుగ నిర్వహించినారు భక్తులు సతి సమేతంగా వచ్చి స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండగ గా తిలకించి స్వామివారి కృపకు పాత్రులైనారు స్వామివారి కల్యాణ మహోత్సవం అనంతరం స్వామివారి ఆశీర్వచనం తీసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించినారు అనంతరం అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మేకల మల్లేశం యాదవ్, ఆలయ ఈవో బి సదయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి స్థానిక ఓదెల ఎంపిటిసి బోడ కుంట లక్ష్మి చిన్న స్వామి పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ నాయకులు చీకట్ల మొ%శీ%డయ్య మాజీ సర్పంచ్ లు ఆకుల మహేందర్, మూల ఉమామహేశ్వరి, మాజీ ఎంపిటిసి లు బోడ కుంట శంకర్, ఆ రెల్లి సరోజన మొ %శీ%డయ్య,ఆలయ ధర్మకర్తలు ఆరెల్లి మొండయ్య డాక్టర్ సతీష్ బత్తుల రమేష్ మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ పరిపాటి నరేందర్ రెడ్డి రాపర్తి మల్లేష్ మూడెత్తుల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి రవి మాజీ ఉపసర్పంచ్ లు గూగుల్ నిమ్మ గోలి లింగారెడ్డి కాంగ్రెస్ నాయకులు గోపతి సదానందం తీర్థాల వీరయ్య నాగపురి రవి గడి గొప్పుల సంతోష్ గొర్ల శ్రీనివాస్ ఇందుర్తి శ్రీనివాస్ పెద్దిరెడ్డి రఘుపతి రెడ్డి గుగులోత్ లింగేష్ వివిధ పార్టీ నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టి చూసుకుంటా

**- ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**



బెజ్జంకి/సిద్దిపేట,మార్చి06(అక్షరం న్యూస్): మనకొండూర్ నియోజక వర్గం తన గెలుపు కోసం పని చేసిన ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టి చూసుకుంటానని మండల కేంద్రంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల అన్నారు. కార్యకర్తలు ప్రభుత్వానికి ప్రజలకు, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి హామీని హర్హులైన వారికి అందేలా చూడలని కోరారు. ఎల్లవేలా కార్యకర్తలకు ప్రజలకు అందుబాటులో తన కార్యాలయంలో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ -2 అధ్యక్షులు ఒగ్గు దామోదర్, మండల పార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, పులి కృష్ణ, మాంకాల ప్రవీణ్, మంకాల బాబు ,మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు అక్కరవేని పోచయ్య మైనార్టీ సెల్ అధ్యక్షులు సాదిక్ ,మాజీ ఉప సర్పంచ్ తిరుపతి రెడ్డి,మెచినేని మాధవ రావ్,చెన్నాడి భాస్కర్ రెడ్డి,మాల మహానాడు అధ్యక్షులు రాజు , మంద శేఖర్,మిట్టపెల్లి భూపతి,పులి రమేష్,గాదం మల్లికార్జున్,పైడిపాల మల్లేశం పైడిపాల పర్శరాం,రవి, స్వామి తదితరులు పాల్గోన్నారు.

# తహశీల్దార్‌ను సన్మానించిన బోయినిపల్లి శ్రీనివాస్ రావు



బెజ్జంకి/సిద్ది పేట,మార్చి06(అక్షరం న్యూస్):ఇటీవల మండల తహసీల్దారుగా బాధ్యతలు చేపట్టిన ఉట్కూరి శ్రీనివాస్ రెడ్డిని తహసీల్దార్ కార్యాలయంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బోయినిపల్లి శ్రీనివాస్ రావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించడం జరిగినది. వీరి వెంట బిఆర్ఎస్ మండల నాయకులు మశం బాబు, నాంపల్లి శంకర్ తదితరులు కలరు.

# కలెక్టర్ ఆదేశాల మేరకు ఇంటర్మీడియెట్ పరీక్షా కేంద్రాల పర్యవేక్షణ




రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 6/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియెట్ పరీక్షలను కమిషనర్ శరత్ చెంద్ర పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పోరేషన్ పరిధిలో నిర్వహిస్తున్న పరీక్షలను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పర్యవేక్షించినట్లు తెలిపారు. అంతేకాకుండా విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ధాతల సాయం అభినందనీయం : నవయువ యూత్‌క్లబ్ సభ్యులు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 6/ అక్షరం న్యూస్ : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు అందిస్తున్న సాయం అభినందనీయమని నవ యువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి, ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి వ్యాఖ్యానించారు. రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో మైలార్ దేవ్ పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తరగతి గదులకు దర్వాజాలు, కిటికీలు శిథిలావస్థలో ఉన్నాయి. నవ యువ యూత్ చోరవతో బుధవారం దుర్గా నగర్ కు చెందిన కోతవల్ నరహరి సహకారంతో పది దర్వాజలు, 20 కిటికీలు తమ సొంత నిధితో సమస్య పరిష్కారం చేశారు. మానవసేవే మాధవసేవ అనే భావంతో ముందుకొచ్చి సంవత్సరాలుగా సమస్యను పరిష్కారం చేసినందుకు నవ యువ యూత్ క్లబ్ తరఫున కొతవల్ నరహరిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి మాట్లాడుతూ.. దాతలు ముందుకొచ్చి సర్కారు పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు రామచందర్, పల్లపు జగన్ తదితరులు పాల్గొన్నారు.

# టి ఎస్ ఆర్ టి సి భద్రాచలం డిపోలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /మార్చి 6/ అక్షరం న్యూస్ :టి ఎస్ ఆర్ టి సి భద్రాచలం డిపోలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల కృష్ణవేణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ వేడుకలలో ఉత్తమ మహిళా కండక్టర్లైన రమణమ్మ రూపవ తి లను మెమెంటోలు ప్రశంసా పత్రం శాలువలతో సత్కరించారు అలాగే ప్రతినిత్యము ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే మహిళలైనా రమ్య చందన దేవి వరలక్ష్మి లక్ష్మిసాహితీలను సన్మానించారు ముఖ్యఅతిథి కృష్ణవేణి మాట్లాడుతూ మహిళలందరూ అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని ప్రభుత్వం వారు ప్రవేశపెట్టిన మహాలక్ష్మి స్కీములోని మహిళలకు ఉచిత ప్రయాణం మహిళలందరికీ ఎంతో దోహదపడుతుందని అన్నారు డిపో మేనేజర్ రామారావు మాట్లాడుతూ ఆర్టీసీని ఆదరిస్తున్న మహిళలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆఫీస్ సూపర్నెంట్ తిరుమల రావు అల్లం నాగేశ్వరరావు సూపర్వైజర్స్ ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# తెల్లం నీకంటే ఊసరవెల్లి నయం...

- కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా పార్టీలోనే కొనసాగిన వ్యక్తి వీరయ్య
- పూటకో పార్టీ మార్చే తెల్లం వెంకట్రావుకు.
- నీతి,నిబద్ధతగల పొదెం వీరయ్య ని విమర్శించే స్థాయి లేదు...
- భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు....



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మార్చి 6/ అక్షరం న్యూస్ : ప్రస్తుత భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఒక ప్రచారమాధ్యమం వేదికగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టిపిసిసి ఉపాధ్యక్షులు పదం వీరయ్య పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ వీరయ్య నివాసంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పత్రిక సమావేశంలో టిపిసిసి సభ్యులు, ఎల్ డి ఎం ఆర్ కోఆర్డినేటర్ నల్లపు దుర్గాప్రసాద్ మరియు భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్ మాట్లాడుతూ.. మాజీ శాసనసభ్యులు పొదెం వీరయ్య , గత బిఆర్ఎస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి కీ కానీ, మంత్రులను కానీ కలిసి భద్రాచల సమస్యలను వివరించే ప్రయత్నం చేయలేదని, ఏరు దాటాక తెప్పను తగలేసే తెల్లం వెంకట్రావు అనటం హాస్యాస్పదం. నిన్న గాక మొన్న శాసనసభ్యునిగా గెలిచిన తెల్లం వెంకట్రావు, గడిచిన పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నియోజకవర్గ ఇన్చార్జిగా ఆ పార్టీకి బాధ్యత వహిస్తూ ఏరోజైనా భద్రాచల నియోజకవర్గ ప్రజల సమస్యల గురించి ఎక్కడైనా మాట్లాడారా, కనీసం ఆ పార్టీ మంత్రులకు, ముఖ్యమంత్రి కి ఆయన చెప్పడం జరిగిందా,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఒక నియంత పరిపాలన కొనసాగిస్తూ వాళ్ల పార్టీ ఎమ్మెల్యేలకు,నాయకులకు సమస్యలపై కలిసేందుకు సమయాన్ని కేటాయించేవారు కాదు. అయినప్పటికీ పొదెం వీరయ్య అసెంబ్లీ సాక్షిగా భద్రాచలం ప్రాంత ముఖ్య సమస్యలైనటువంటి ఐదు పంచాయతీల గురించి, భద్రాచల రామాలయ అభివృద్ధి గురించి, కరకట్టను ప్రతిష్టపరిచేందుకు ఇంకా అనేక సమస్యలపై అసెంబ్లీ వేదికగా మరియు వరదల టైంలో భద్రాచలం కి వచ్చిన మాజీ ముఖ్యమంత్రి, మంత్రులకు భద్రాచల ప్రజల సమస్యలను వినతి పత్రం ద్వారా వారి దృష్టికి తీసుకువెళ్లిన సంగతి రాష్ట్ర ప్రజలందరికీ తెలిసిన విషయమే, మరి నీకు కనపడలేదా లేదా కళ్ళుండి గుడ్డువాడిలాగా మాట్లాడటం సరికాదు ఎం.ఎల్.ఎ తెల్లం వెంకట్రావు.... నీతికి, నిబద్ధతకు నిలువెత్తు రూపం పొదెం వీరయ్య ,తన రాజకీయ జీవితమే మొదలు కాంగ్రెస్ పార్టీలో, 35 సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ గెలుపోటములు చూసిన వ్యక్తి వీరయ్య , గతంలో వీరయ్య గారు భద్రాచలం ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మీ టిఆర్ఎస్ ప్రభుత్వం అనేక రకాలుగా ఆయనను ప్రలోభాలకు గురి చేస్తూ చేసిన ప్రయత్నాలన్నీ, మీరిచ్చే డబ్బు పదవులు తన కాలి బటనవేలుతో సమానమని ప్రతిపక్ష పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతు భద్రాచల ప్రజల సమస్యలపై పోరాడిన నాయకుడు వీరయ్య అలాంటి నాయకున్ని విమర్శించే స్థాయి కానీ,అర్హత కానీ పూటకో పార్టీ మార్చి, కేవలం మీ రాజకీయ లబ్ధి కోసం, ఇసుక దందాలు, భూ దందాలు, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకొని ఆస్పత్రులు కట్టి వాటన్నింటినీ కాపాడుకునేందుకే పూటకో పార్టీ మారే తెల్లం వెంకట్రావుకి అర్హత లేదని. మీ నియంత పాలనకు విసిగిపోయే కదా రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టింది, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజాపాలన కొనసాగిస్తుంది కాబట్టే నీలాంటి ప్రతిపక్ష ఎమ్మెల్యేను మా గౌరవ ముఖ్యమంత్రి కానీ,గౌరవ మంత్రులు కానీ కలిసి సమస్యలను చెప్పుకునేందుకు అవకాశం ఇస్తున్నారు. నియోజకవర్గం ప్రజలకు అందరికీ తెల్లం వెంకట్రావు అంటేనే అవకాశవాద రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ అని తెలిసిపోయింది, అవకాశవాద రాజకీయాలు చేస్తూ నియోజకవర్గ అభివృద్ధి కోసం అంటూ కప్పట్నాటకాల ఆడే మీకు నైతిక విలువలు లేవు నియోజకవర్గ అభివృద్ధి కోసం, అభివృద్ధి నిధుల కోసం ముఖ్యమంత్రి ని కలిసే ప్రజాప్రతినిధి ఎవరైనా పార్టీ క్యాడర్ను వెంటపెట్టుకొని వెళతారా, కుటుంబ సమేతంగా వెళతారా.....

మీరు చేస్తున్న స్వార్థ రాజకీయాలు భద్రాచల నియోజకవర్గ ప్రజలందరూ గమనిస్తూ మీలాంటి వ్యక్తిని భద్రాచల నియోజకవర్గానికి శాసనసభ్యునిగా ఎందుకు గెలిపించామని బాధపడుతున్నారు. మీరు నిజంగా నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి ని కలిస్తే స్వాగతిస్తామని, కానీ కపట నాటకాలు చేస్తూ,ఊసరవెల్లి రాజకీయాలకు తెర తీస్తే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఒకవైపు కాంగ్రెస్ పార్టీలో చేరుతామంటూ మీరే లీకలు ఇస్తూ, మా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిన పొదెం వీరయ్య పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు... ఈ సమావేశంలో

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బలుసు నాగ సతీష్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అడబాల వెంకటేశ్వరరావు, బంధం శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు సోడి చలపతి,తమ్మల వెంకటేశ్వరరావు, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతరేల సుధీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాస మల్ల రాము, ఓబీసీ సెల్ పట్టణ అధ్యక్షులు సూరంపూడి రాంప్రసాద్,ఆర్కే మాల్ అధినేత దొడ్డిపట్ల కోటేష్,మినీ హెూటల్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి జిందా, కొల్లపూడి వరుణ్, సాంబశివరావు, మహిళా కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ పందాల సరిత,టిడిపి నాయకులు ఎస్.కె అజీమ్,అభినేని శ్రీనివాస్, కుంచాల రాజారాం తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం రానున్న ముఖ్యమంత్రి భద్రాచలం అభివృద్ధి పట్ల స్పష్టమైన ప్రకటన చేయాలి

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /మార్చి 6/ అక్షరం న్యూస్ : రాష్ట్రంలో నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత మొట్టమొదటిసారి భద్రాచలం వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి భద్రాచలం అభివృద్ధి పట్ల స్పష్టమైన ప్రకటన చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. ఈరోజు పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన పార్టీ భద్రాచలం పట్టణ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. భద్రాచలం అభివృద్ధి పట్ల గత బిఆర్ఎస్ ప్రభుత్వ%శీ% తీవ్రంగా నిర్లక్ష్యానికి గురైంది అని అన్నారు. రాష్ట్ర విభజనలో, జిల్లా విభజనలో భద్రాచలం తీవ్రంగా నష్టపోయిందని ఆ నష్టాన్ని పూడ్చేందుకు గత ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టలేదని అన్నారు. నిత్యం రాముని జపం చేసే కేంద్ర బిజెపి ప్రభుత్వం కూడా భద్రాచలం పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించిందని అన్నారు. నేపథ్యంలో తొలిసారి భద్రాచలం వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలం అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలలో భాగంగా భద్రాచలం కు రక్షణ కవచంగా ఉన్న కరకట్టను ఎత్తు పెంచి పొడిగించి పటిష్టపరిచేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని, భద్రాచలం కు ఆనుకొని ఉన్న ఐదు పంచాయతీలను తెలంగాణలో కలిపెందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వంతో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని, భద్రాచలం కేంద్రంగా ఉన్న సూపర్ స్పెషాలిటీ ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని, భద్రాచలం ఆలయాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని, పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ తో భద్రాచలం కు పొంచి ఉన్న ప్రమాదంపై నిర్దిష్టంగా సర్వే చేసి ముంపు పై స్పష్టత నివ్వాలని విజ్ఞప్తి చేశారు..అలాగే స్థానికంగా ఉన్నటువంటి అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ , ఇందిరమ్మ ఇండ్లు, ఇంటి స్థలాలు లేనివారికి స్థలాలు కేటాయించి నిర్మాణం ఇవ్వాలని వారు కోరారు. పట్టణ సమస్యలతో పాటు నియోజకవర్గంలోని పోడు భూముల సమస్య, త్రాగు, సాగు నీటి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బి.వెంకటరెడ్డి, బండారు శరత్ బాబు, వై వెంకట రామారావు, నాదెళ్ల. లీలవతి, పట్టణ కమిటీ సభ్యులు డి. లక్ష్మి, జీవన జ్యోతి, కున్జా శ్రీను, న్.నాగరాజు, సి. హెచ్. మాధవరావు, ఎస్ డి ఫిరోజ్ , సీనియర్ నాయకులు ఎం. వి. యస్. నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దగ్ధం అవమానకరం

**ఆదివాసి ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు దిష్టిబొమ్మ దగ్ధం చేయటం పట్ల తీవ్ర అభ్యంతరం**

**మహాజన సమితి ఆదివాసి మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కంగాల రమణకుమారి.**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /మార్చి 6/ అక్షరం న్యూస్ : కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య ను ఓడించిన నాయకులు వీరయ్య మెప్పుకోసం విశ్వ ప్రయత్నం చేస్తున్నారని వీరయ్య గెలిచి ఉంటే మంత్రి అయ్యేవాడని ఎవరేంటో వీరయ్యకి తెలుసునని మహాజన సమితి ఆదివాసి మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కంగాల రమణకుమారి పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆమె ఓ ప్రకటనలో మాట్లాడుతూ... ఆదివాసి ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు దిష్టిబొమ్మ దగ్ధం చేయడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామని ఆదివాసి దిష్టిబొమ్మ దగ్ధం చేయడమేంటని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు ఆదివాసీల ప్రజలు నాయకులు గమనించాలని ఇవాళ ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దగ్ధం రేపు మన అస్తిత్వానికే ప్రమాదం ఏర్పడుతుందని ఆమె పేర్కొన్నారు. దగ్ధం చేసిన కార్యక్రమంలో ఆదివాసీలు లేకపోవడం అధిపతి కులాల ధోరణి అద్దం పట్టినట్టు కనిపిస్తుందని ఆమె అన్నారు ఆదివాసి ప్రాంతాన్ని ఆదివాసీలే పరిపాలించుకోవాలని కానీ ఆధిపత్య కులాల గుప్పెట్లో రాజకీయ చక్రం తిరుగుతుందని ఆది వాసులకు చిన్నాచితక పదవులు ఇచ్చి వెనుక భాగాన ఎక్కడో ఉంచుతున్నారని ముందు వరుసలో ఆధిపత్య కులాల అగ్ర నాయకుల పెత్తనం కనిపిస్తుందని ఆమె మండిపడ్డారు. ఇప్పటికైనా ఆదివాసీ ప్రాంతాల్లో ఆదివాసీ నాయకులు అగ్రభాగాన ఉండి ఈ ప్రాంత మనుగడ కోసం అభివృద్ధి కోసం ఆదివాసి చట్టాల రక్షణ కోసం పనిచేయాలని ఆదివాసి ఎమ్మెల్యేలకు రక్షణ కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు

# మహాశివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలి : కౌన్సిలర్ పద్మారావు

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 6/ అక్షరం న్యూస్ : మణికొండ మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ మునిసిపల్ కమిషనర్, కౌన్సిలర్స్, కో-ఆప్షన్ సభ్యులు వారందరికీ మహా శివరాత్రి సందర్భంగా అమరనాథ్ దివ్య దర్శనం బ్రహ్మ కుమారి మణికొండ బ్రాంచ్ ఆధ్వర్యం లో గురువారం, శుక్రవారం సాయంత్రం 5 గంటల నుంచి 10 గంటల వరకు దివ్య దర్శనం ఉంటుందని తెలిపారు. అందులో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు, ఆధ్యాత్మిక చర్చలు, పోటీలు నిర్వహించారు. మున్సిపాలిటీ ఉద్యోగస్తులు అందరూ సమయానికి వచ్చి ఈ కార్యక్రమాలను విజయవంతంగా చేయాలని 7 వ వార్డు కౌన్సిలర్ పద్మారావు తెలిపారు.


# క్రీడల ద్వారా ఉల్లాసం, ఆరోగ్యం లభిస్తాయి



చొప్పదండి/ కరీంనగర్,మార్చి 06 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా రుక్మాపూర్ మోడల్ స్కూల్ లో నెహ్రూ యువాకేంద్ర, నవతరం యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటీల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని వైస్ ఎంపీపీ విజయ లక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు ఇతర సంస్కృతి ప్రదర్శనలో ప్రతిభ కనబరచాలన్నారు, నిత్యం క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత కలిగి ఉంటే అనేక ఆరోగ్య సమస్యలకు దూరంగా ఉండవచ్చు అన్నారు తనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ వైస్ ప్రిన్సిపల్ ముక్తిప్రసాద్ ఉపాద్యాయులు వరప్రసాద్, కొండయ్య,శ్రీనివాస్,పిఇటి ఆస్మాన్ సుల్తాన్,యువజన సంఘం నాయకులు చల్ల అనూష్ , రాచకొండ శ్రీనివాస్, రాజు,అనిల్ రాధాకృష్ణ, సిద్ధు,తదితరులు పాల్గొన్నారు

# విజయ గణపతి దేవాలయం ముందు సిమెంట్ రోడ్ ని పరిశీలించిన టింకు రెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 6/ అక్షరం న్యూస్ : శ్రీ విజయ గణపతి దేవాలయ కమిటీ, భాగ్యనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ విజ్ఞప్తి మేరకు యువ నాయకుడు టింకు రెడ్డి చొరవ తీసుకొని కాంట్రాక్టర్ రామ్ రెడ్డితో దేవాలయం ముందు సిమెంట్ రోడ్డు వేయించారు. గతంలో ఈ రోడ్డులో నడిచే వాహనాలు ఎన్నో కింద పడిపోయాయని నరేష్ తెలిపారు. టింకు రెడ్డికి, రామ్ రెడ్డికి శ్రీ విజయ గణపతి ఆలయం, భాగ్యనగర్ కాలనీ తరఫున ధన్యవాదాలు తెలిపారు.

# నిరుపేద కుటుంబానికి అండగా బిసీఎం ప్రెస్ క్లబ్

**మానవత్వం చాటుకున్న బి సీఎం ప్రెస్ క్లబ్ మీడియా వెల్ఫేర్ సొసైటీ కమిటీ**

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మార్చి 6/ అక్షరం న్యూస్ : ఇంటి పెద్దదిక్కు కోల్పోయిన ఓ నిరుపేద కుటుంబానికి బీసీఎం ప్రెస్ క్లబ్ అండ్ మీడియా వెల్ఫేర్ సొసైటీ ఆసరాగా నిలిచింది. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డి.రవి కుమార్ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలో భగవాన్ దాస్ కాలనీకి చెందిన బొల్లి అచ్చయ్య గత నెల 24 న చనిపోయారు. ఇంటి పెద్ద కోల్పోయి దిక్కు తోచని స్థితి లో ఉన్న కుటుంబానికి. బి సి ఎం ప్రెస్ క్లబ్ అండ్ మీడియా వెల్ఫేర్ సొసైటీ కమిటీ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం నిత్యవసర సరుకులు అందజేశారు. ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ కష్టాలలో ఉన్న నిరుపేద కుటుంబాలకు బి సి ఎం ప్రెస్ క్లబ్ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా బొల్లి అచ్చయ్య కుటుంబ సభ్యులు మాట్లాడుతూ పెద్ద దిక్కును కోల్పోయిన మా కుటుంబానికి అండగా నిలిచిన ప్రెస్ క్లబ్ కమిటీ కి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డి రవికుమార్ సెక్రెటరీ బి సాయి కౌశిక్, కోశాధికారి పి జీవన్ శివకుమార్, గౌరవ అధ్యక్షులు కటారి కృష్ణ, జి వెంకటేశ్వర్లు, మరియు కారకవర్గం సభ్యులు ఏ సుధీర్, ఎం.డి. యాకోబ్ మియా,కే రాజేష్, జి సాంబశివ, డి సతీష్ బాబు, జి సాయిబాబు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సీబీఐటీలో ఓటరు అవగాహన కార్యక్రమం



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 6/ అక్షరం న్యూస్ : గండిపేట్ సిబిఐటిలో కేంద్ర ప్రభుత్వ విద్యా మంత్రి, యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ సూచన మేరకు ఓటరు అవగాహన ప్రచారం – మేరా పెహ్లా ఓటు దేశ్ కే లియే గత మూడు రోజుల జరుగుతున్న కార్యక్రమంకు ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నార్సింగి మున్సిపాలిటీ కమీషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి హాజరై ఓటు దాని విలువ గురించి వివరించారు. ప్రజాస్వామ్యం లో ఓట్ అనేది ఒక వజ్రాయుధం లాంటిదని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సివి నరసింహులు ప్రజల ద్వారా, ప్రజల కోసం, ప్రజల కోసం అబ్రహం లింకన్ అన్న మాటల గురించి వివరించారు. ప్రజాస్వామ్య దేశంలోని ప్రజలు ఎటువంటి ఒత్తిడి లేకుండా తమ ప్రభుత్వాన్ని స్వయంగా ఎన్నుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఎన్నికల అక్షరాస్యత క్లబ్ – సిబిఐటి నిర్వహించింది.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు అందించిన ముద్దం మహేష్ గౌడ్

- జిల్లా పరిషత్ బాలికల, మండల పరిషత్ పాఠశాల లో
- పరీక్ష ప్యాడ్స్, పెన్నులు అందించిన
- పీఏసీఎస్ వైస్ చైర్మన్ ముద్దం మహేష్ గౌడ్



చొప్పదండి /కరీంనగర్, మార్చి 06 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల,బాలికల ప్రాథమిక పాఠశాల లో, చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వైస్ చైర్మన్ ముద్దం మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థి, విద్యార్థినులకు పరీక్ష పాడ్స్, పెన్నులు అందచేసినారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ గుర్రం భూమా రెడ్డి,మండల కో ఆప్షన్ సభ్యులు రహమాన్ పాషా, మాజీ మార్కెట్ డైరెక్టర్ బైరాగోని ఆనంద్ గౌడ్, చొప్పదండి మత్స్య పారిశ్రామిక సహకార సంఘము అధ్యక్షులు పిట్టల వెంకటేష్,ఎలిగేటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అరాంఘటర్ చౌరస్తాలో ప్రభుత్వ భూమిని కబ్జాను అరికట్టాలి : వనంపల్లి జైపాల్‌రెడ్డి

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 6/ అక్షరం న్యూస్ : అరాంఘర్ చౌరస్తాలో ప్రభుత్వ భూమిని కబ్జా చేయాలని ప్రయత్నం చేస్తున్నారని, రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి మండిపడ్డారు. కాటేదాన్ విలేజ్ సర్వేనెంబర్ 54 లో 4 ఎకరాల 18 గుంటలు, సర్వేనెంబర్ 55 లో4 ఎకరాల 24 గుంటలు, సర్వేనెంబర్ 56 లో 7 ఎకరాల 18 గుంటలు, మొత్తం ప్రభుత్వ భూమి 16 ఎకరాల 20 గుంటల భూమిని జీవోఎంఎస్ నెంబర్ 1406 ప్రకారం అప్పటి ఉన్నటువంటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ వెల్ఫేర్ కు ఇవ్వడం జరిగిందన్నారు. కొందరు వ్యక్తులు సర్వే నెంబర్ 55 లో 4 ఎకరాల 24 గంటల భూమి మాది అని బహిరంగ మార్కెట్లో అమ్ముతున్నామని చెప్పి కొందరు వ్యక్తులు ఆ స్థలాన్ని చూపుతున్నారన్నారు. 65 వేలకు గజము అమ్ముతామని బ్రోకర్లని తీసుకువచ్చి ఆ స్థలాన్ని చూపడం జరుగుతుందన్నారు. సోషల్ వెల్ఫేర్ కౌన్సిల్ కార్యదర్శి సంపత్ రావుకు వనంపల్లి జైపాల్ రెడ్డి ఫోన్లో కొందరు వ్యక్తులు మాది భూమి అని చెప్పి అమ్ముతున్నామని చెబుతున్నారని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో 6 మంది హైకోర్టులో కేసు వేయడం జరిగిందన్నారు. ఆ కేసులు అన్నిటిని రంగారెడ్డి జిల్లా కలెక్టర్లు గతంలో కొట్టివేయించడం జరిగిందన్నారు. ఇలాంటి ప్రయత్నాలు చేసే వారికి తగిన గుణపాఠం చెప్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ యాజమాన్యం సోషల్ వెల్ఫేర్ కౌన్సిల్ మధ్య చర్చలు జరుగుతున్నాయని చెప్పడం జరిగిందన్నారు. త్వరలోనే చర్చలు జరిపి పరిష్కారం అయ్యే విధంగా చూస్తామని అన్నారు. అధికారులు వెంటనే అరంఘర్ చౌరస్తాలోని ఏడెకరాల 22 గుంటల భూమి ప్రభుత్వ భూమిలో అంత రాష్ట్ర మినీ బస్ టర్మినల్ బస్టాండ్ నిర్మించాలని అన్నారు. కబ్జాకు ప్రయత్నిస్తున్న వ్యక్తులపై తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.

### జే కే సి టి ఏర్పాటు చేసిన క్రికెట్ నెట్ ప్రాక్టీస్ ను ప్రారంభించిన

# ఐటీడీఏ పీవో కావూరి చైతన్య, ఓఎస్డి ఉమామహేశ్వర్ రెడ్డి



భద్రాచలం/ మార్చి 6 అక్షరం న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 3.5 లక్షల వ్యయంతో జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన క్రికెట్ ప్రాక్టీస్ నెట్ కోర్టును బుధవారం ఐటీడీఏ పీవో కావూరి చైతన్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. తొలుత జెకె సిటీ ట్రస్ట్ అధ్యక్షులు జమాల్ ఖాన్ శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. పాఠశాల ప్రధాన ద్వారం నుండి లోపలి వరకు విద్యార్థిని విద్యార్థులు పూలతో ఘనంగా ఆహ్వానం పలికారు. గిరిజన సాంప్రదాయ డోలు కొమ్ముల నృత్యాలతో మధ్య పీవో, ఓఎస్డి జమాల్ ఖాన్ లను ఘనంగా ఆహ్వానం పలికారు. అనంతరం లాంగ్ జంప్ కోర్టును విద్యార్థులతో కట్ చేయించి ప్రారంభించారు. క్రికెట్ ప్రాక్టీస్ రెండో భాగాన్ని చింతూరు ఎంపీపీ ఆమల చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేయించడం జరిగింది. తదుపరి ఐటీడీఏ పీవో చైతన్య, ఓఎస్డి మహేశ్వర్ రెడ్డి క్రికెట్ బౌలింగ్ బ్యాటింగ్ చేయడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన సభ వేదికపై జెకె సిటీ ట్రస్ట్ అధ్యక్షులు జమాల్ ఖాన్ మాట్లాడుతూ ఆటలు ఆడుతూ పాఠాలు నేర్చుకుంటూ పైకి ఎదగాలని ఆటలు ఆరోగ్యాన్ని ఇస్తే గురువులు నేర్పే విద్య మంచి జీవితాన్ని ఇస్తాయన్నారు. మంచి పనులకు దైవం ఎప్పుడు తోడుగా ఉంటుందని చెడు వ్యసనాలను విడనాడి మంచి మార్గం వైపు పయనించాలన్నారు. కులాలు లేవు మతాలు అనే తారతమ్యాలు లేకుండా అందరూ ఒక తల్లి బిడ్డల్లా కలిసిమెలిసి ఉండాలని తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలన్నారు. సెల్ఫోన్ వాడకం నేడు యువతలో చెడు భావాలను రేకెత్తించేలా ఉన్నాయని వాటితో మంచి మార్గాలను ఎంచుకునేలా వాటిని వినియోగించుకోవాలన్నారు. నేటి సమాజంలో యువత చెడు వ్యసనాలకు దగ్గర కాకుండా ఇటువంటి క్రీడా ప్రాంతాల్లో యువకులు దృష్టి పెట్టి శ్రద్ధతో క్రీడల్లో రాణిస్తే క్రీడాకోటాల్లో కూడా మంచి ఉద్యోగాలు పొందే అవకాశం ఉందన్నారు. చింతూరు క్రికెట్ యూత్ అసోసియేషన్ యువకులు క్రికెట్ ప్రాక్టీస్ కోర్టు కావాలని కోరిన వెంటనే తాను ముందుండి ఖర్చుకు వెనుకాడకుండా సహకారం అందించడం జరిగిందని మంచి మనసుతో యువకులు కోరిన ఒక మంచి పనికి తాను చేసిన ఈ సాయం చాలా మంచిదని ఇటువంటి వాటికి తాను ఎప్పుడు సహాయం చేసేందుకు ముందు ఉంటానన్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం కొరకు వంట పాత్రలు కావాలని కోరిన వెంటనే 40 వేల రూపాయల వ్యయంతో వాటిని ఏర్పాటు చేసి అందించామన్నారు. అదేవిధంగా దశాబ్దాల కాలం నుండి పాటుపడిన పాఠశాల ఆవరణంలో ఉన్న శిథిలావస్థ భవనానికి గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని పాఠశాల సిబ్బంది యువకులు కోరిన మేరకు తాను వెంటనే గ్రంథాలయ నిర్మాణాన్ని చేపడతామన్నారు. వైఎస్ ఎంపిపి చిన్ని మాట్లాడుతూ జమాల్ ఖాన్ ఎంతోకాలంగా తనకు పరిచయం ఉన్న వ్యక్తి అని తాను ఎందరినో రోగులను ఆయన వద్దకు పంపి అతను ఇచ్చిన ఆయుర్వేద మందులతో వ్యాధులు నయమైనాయని సహాయం చేసే గుణం అతనిలో ఉందని 2022 లో నాలుగు మండలాల్లో సంభవించిన వరదలకు గురైన నిర్వాసిత కుటుంబాలకు ఆయన నిత్యాసరాలు అందించి ఎంతో సహాయపడ్డరు అని తెలిపారు. అనంతరం పలువురు ప్రముఖులు జమాల్ ఖాన్ సేవలను కొని ఆడారు. తదుపరి చింతూరు క్రికెట్ అసోసియేషన్ యూత్ మరియు పాఠశాల సిబ్బంది జమాల్ ఖాన్ను శాలువాతో సన్మానించి మెమొంటోను అందించి ఘనంగా సత్కరించారు. జాతీయస్థాయిలో వెయిట్ లిఫ్టింగ్ లో ప్రతిభ కనబరిచి అనేక మెడల్ను సాధించిన స్థానిక కస్తూరిబా విద్యార్థిని మధుచందన, కోచ్ గంగాధరును సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవిబాబు, ఎంఈఓ లక్ష్మీనారాయణ, సీఐ గజేంద్ర కుమార్, సిపిఎం మండల కార్యదర్శి సీసం సురేష్,టి.డి.పి మండల అధ్యక్షుడు ఇ ల్లా చిన్నారెడ్డి, ఒడిస్సా రాష్ట్రం మల్కాన్గిరి జిల్లా క్రికెట్ అసోసియేషన్ చైర్మన్ ఫారుక్ ఖాన్, కుంట క్రికెట్ అధ్యక్షులు ఉమా రెడ్డి, పాఠశాలప్రధానోపాధ్యాయులు శ్యామల సుబ్బయ్య, జెకె సిటీ ట్రస్ట్ సెక్రటరీ ఏం డి, ఇమ్రాన్ ఖాన్, ట్రస్ట్ ఇన్చార్జి సుభాని, సిబ్బంది శేఖర్, క్రికెట్ యూత్ సభ్యులు రియాజ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ పరీక్షల షెడ్యూల్ విడుదల

- జూన్ 9న గ్రూప్ 1 ప్రిలిమ్స్
- ఆగస్టు 7, 8 తేదీల్లో గ్రూప్-2 పరీక్ష
- నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్-3 పరీక్షలు

హైదరాబాద్,మార్చి6అక్షరం న్యూస్ :

తెలంగాణలో నిరుద్యోగులకు శుభవార్త వచ్చింది. నియామక పరీక్షల తేదీలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. గ్రూప్ 1, గ్రూప్–2, గ్రూప్–3 పరీక్ష తేదీలను బుధవారం నాడు టీఎస్ పీఎస్సీ ప్రకటిచింది. ఆగస్టు 7, 8 తేదీల్లో గ్రూప్–2 పరీక్ష నిర్వహించనున్నారు. నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్–3 పరీక్షలను నిర్వహిస్తామని ప్రకటించారు. గ్రూప్ 1 ప్రిలిమ్స్ జూన్ 9న నిర్వహించనున్నారు. గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలు అక్టోబర్ 21 న ప్రారంభం కానున్నాయి.తెలంగాణ వచ్చి పదేళ్లు అవుతున్నా, ఒక్కసారి కూడా గ్రూప్–1 పోస్టులు భర్తీ కాలేదు. గత నోటిఫికేషన్ రద్దు చేసి, మొత్తం 563 పోస్టుల భర్తీకీ కమిషన్ ఫిబ్రవరి 19న నోటిఫికేషన్ విడుదల చేసింది. డిగ్రీ అర్హత ఉన్నవారు గ్రూప్–1 ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. గత నోటిఫికేషన్ సమయంలో దరఖాస్తు చేసుకున్నవారు తాజా నోటిఫికేషన్ కు ఎలాంటి ఫీజు కూడా చెల్లించాల్సిన అవసరంలేదు. సరైన అర్హతలున్న అభ్యర్థుల నుంచి ఫిబ్రవరి 23 నుంచి మార్చి 14న సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తులు స్వీకరించనున్నారు. గరిష్ఠవయోపరిమితి 44 సంవత్సరాల నుంచి 46 సంవత్సరాలకు పెంచారు.

83 'గ్రూప్–2' పోస్టుల భర్తీకి గతంలోనే నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే పరీక్షా తేదీలను వాయిదా వేస్తూ వచ్చింది గత ప్రభుత్వం. చివరగా నవంబర్ నెలలో గ్రూప్ 2 ఎగ్జామ్ రీషెడ్యూల్ చేయగా.. ఎన్నికల

షెడ్యూల్ కారణంగా ఈ ఏడాది జనవరిలో నిర్వహించడానికి రీషెడ్యూల్ చేసింది గత బోర్డ్. అంతలోనే ఎన్నికలు జరిగి ప్రభుత్వం మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం టీఎస్ పీఎస్సీ కమిషన్ చైర్మన్ గా మాజీ డీజీపీ మహేందర్ రెడ్డిన నియమించింది. ఈ క్రమంలో ఆగస్టు 7, 8 తేదీల్లో గ్రూప్–2 పరీక్ష నిర్వహించనున్నట్లు తాజాగా ప్రకటించారు. మున్సిపల్ కమిషనర్, ఏసీటీవో, తహసిల్దార్, సబ్–రిజిస్ట్రార్, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్, డిస్టిక్ట్ ప్రొబేషన్ ఆఫీసర్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్, మండల పంచాయతీ అధికారి, ప్రొహిబిషన్ / ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్, అసిస్టెంట్ డెవలప్‌మెంట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీసీ డెవలప్‌మెంట్ ఆఫీసర్, అసిస్టెంట్ రిజిస్ట్రార్, అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేయనున్నారు. తెలంగాణలో 'గ్రూప్–3' ఉద్యోగాల భర్తీకి టీఎస్ పీఎస్సీ 2022 డిసెంబరు 30న నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 1363 ఖాళీలను భర్తీ చేయనున్నారు. పలు విభాగాల్లో జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అకౌంటెంట్, ఆడిటర్, సీనియర్ ఆడిటర్, అసిస్టెంట్ ఆడిటర్, అకౌంటెంట్ పోస్టులను టీఎస్ పీఎస్సీ భర్తీ చేయనుంది. గ్రూప్–3 పరీక్షలను నవంబర్ 17, 18 తేదీల్లో నిర్వహిస్తామని ప్రకటించారు.

తెలంగాణ నిరుద్యోగులకు బిగ్ అలర్ట్. టీఎస్‌పీఎస్–సీ(÷ూఖాఅ) కీలక ప్రకటన విడుదల చేసింది. గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్షల షెడ్యూల్‌ను(ఇలీజీప ÷ూఇర౹టబ్గీ÷) ఖరారు చేసింది టీఎస్‌పీఎస్‌సీ. ఇందుకు సంబంధించి ఒక ప్రకటన విడుదల చేసింది. ఇప్పటికే పాత గ్రూప్ 1 నోటిఫికేషన్ రద్దు చేసి కొత్త గ్రూప్ 1 నోటిఫికేషన్‌ను విడుదల చేసిన టీఎస్‌పీఎస్‌సీ తాజాగా ఎగ్జామ్ షెడ్యూల్‌ను ప్రకటించింది.

## వందరోజుల పాలనలో ఒరిగిందేమిటి

హైదరాబాద్,మార్చి6( అక్షరం న్యూస్ : సీఎం రేవంత్ వంద రోజుల పాలన చూసి కాంగ్రెస్‌కు ఓటెయ్యండి అని అంటున్నారని.. కాంగ్రెస్ వంద రోజుల పాలనలో ఏమైందని సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. 'కాషాయ పేపర్‌పై మోడీకి లవ్ లెటర్ రాసిండు. కాంగ్రెస్‌ను కూడా మోసం చేసిండు. రాహుల్ ప్రధానిని తిడితే సీఎం రేవంత్ అలై బలై తీసుకున్నారు. మళ్లీ మోదీయే ప్రధాని అవుతారు అన్నట్లుగా రేవంత్ మాట్లాడారు. రాహుల్ గాంధీయే ప్రధాని అవుతే మోదీ అవసరం ఏముంది నీకు. దేశంలో కాంగ్రెస్ గెలవదని చెప్పకనే చెప్పిండు. రాహుల్ గాంధీ గుజరాత్ మోడల్ నిరంకుశమైనదని చెబుతున్నారు. ఆ గుజరాత్ మోడల్ కావాలని రేవంత్ అంటున్నారు.

## బిఆర్ఎస్‌లో మరో వికెట్ డౌన్

**బిఎస్పీతో బిఆర్ఎస్ మైత్రిపై ఆగ్రహం**

**సిఎం రేవంత్‌ఓ మాజీ ఎమ్మెల్యే కోనప్ప భేటీ**

**హైదరాబాద్,మార్చి6అక్షరం న్యూస్ :**


:తెలంగాణలో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఇప్పటికే పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు బీఆర్ఎస్‌ను వీడగా.. ఇప్పుడు మరో కీలక నేత పార్టీని వీడేందుకు సిద్ధమయ్యారు. సిర్పూరు మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పార్టీకి రాజీనామా చేసేందుకు సిద్ధమయ్యారు. గత ఎన్నికల్లో కోనప్పపై బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ పోటీ చేశారు. తన ఓటమికి ప్రవీణ్ కుమార్ కూడా కారణమనే భావన కోనప్పలో ఉంది. ఈ క్రమంలో పార్టీ అధినేత కేసీఆర్ తనతో కనీసం మాట మాత్రమైనా చెప్పకుండా పొత్తు నిర్ణయం తీసుకున్నారని అసంతృప్తితో ఉన్నారు. హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డితో కోనేరు కోనప్ప భేటీ అయ్యారు . మంగళవారం నాడు తన అనుచరులతో రహస్య సమావేశం నిర్వహించిన కోనేరు కోనప్ప.. ఇప్పుడు ఏకంగా సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. నేడోరేపో పార్టీకి రాజీనామా చేయాలని భావిస్తున్నారు. అనంతరం ఈ నెల 12వ తేదీన గానీ.. 15వ తేదీన గానీ కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయించుకున్నారని సమాచారం. కోనేరు కోనప్ప బీఆర్ఎస్ పార్టీని వీడటానికి ప్రధాన కారణం బీఎస్పీతో పొత్తు పెట్టుకోవడమే అని ఆయన అనుచరులు చెబుతున్నారు. కాగా, అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం తరువాత పార్లమెంట్ ఎన్నికల ముందు బీఆర్ఎస్ పార్టీకి వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఇప్పటికే పలువురు సిట్టింగ్ ఎంపీలు ఇతర పార్టీల్లో చేరుతుండగా.. మరికొందరు ఎమ్మెల్యేలు సైతం బీజేపీ, కాంగ్రెస్‌తో మంతనాలు జరుపుతున్నట్లు తెలుస్తుంది. క్షేత్రస్థాయిలో నేతలు ఇప్పటికే జెండా మార్చేశారు. ఇప్పుడు ఎమ్మెల్యేలు, ఎంపీలు పక్క చూపులు చూస్తున్నారు. మరి పార్లమెంట్ ఎన్నికల నాటికి బీఆర్ఎస్ పరిస్థితి ఎలా ఉంటుందో చూడాలి.

# రైతులకు అండగా రైతునేస్తం

**కార్యక్రమానికి సిఎం రేవంత్ శ్రీకారం**

హైదరాబాద్,మార్చి6అక్షరం న్యూస్ :

రైతులకు సూచనలు,సలహాలు ఇస్తూ వారిని ఉన్నతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఏర్పాటు చేసిన రైతు నేస్తం కార్యక్రమాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం నాడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం ద్వారా రైతుల సమస్యలను పరిష్కరించే వినూత్న కార్యక్రమమే 'రైతు నేస్తం'. దశలవారీగా 3 సంవత్సరాల్లో 2,601 రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లను ఏర్పాటు చేయనున్నారు.



ఇందుకోసం రూ. రూ.97 కోట్లు కేటాయించారు. మొదటి దశలో 110 అసెంబ్లీ నియోజకవర్గాల్లో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకోసం రూ. 4.07 కోట్లు విడుదల చేసింది ప్రభుత్వం. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు, రైతులకు చేదోడు వాదోడుగా డిజిటల్ ప్లాట్ ఫారం ఏర్పాటు చేయనున్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులతో క్షేత్రస్థాయిలో సమస్యలపై రైతులతో చర్చలు జరపనున్నారు. గ్రామాల నుంచే రైతులు ఆన్‌లైన్‌లో తమ పంటలకు సంబంధించిన సలహాలు, సూచనలు అందుకోవటం, తమ అనుభవాలను ఇతర రైతులతో పంచుకోవటానికి అవకాశం ఉంటుంది. ప్రతి మంగళవారం, శుక్రవారం విస్తరణాధికారులు, రైతులతో రైతు నేస్తం కార్యక్రమం అమలవుతుంది. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీ సహకారంతో రాష్ట్ర వ్యవసాయశాఖ రైతులకు భరోసానిచ్చేందుకు ఈ కార్యక్రమం చేపట్టింది.

## కత్తెరసాల మల్లన్నను దర్శించుకున్న దాసరి ఉష

**ఓదెల/ పెద్దపల్లి మార్చి 06(అక్షరం న్యూస్):** ఓదెల మండలం కనగార్తి గ్రామంలో వెలిసిన కత్తర సాల మల్లన్న పట్నాలు సందర్భంగా బుధవారం బహుజన సమాజ్ పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ



కరీంనగర్ పార్లమెంటు ఇన్చార్జి దాసరి ఉష దర్శించుకుని ముక్కులు చెల్లించుకున్నారు మాట్లాడుతూ స్వామి వారి దయవల అందరూ సుభిక్షంగా ఉండాలని పాడిపంటలు పండి అందరి కళ్ళలో ఆనందం నింపే విధంగా ఆ దేవుడు కరుణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు బొంకూరి దుర్గయ్య , అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సాతురి అనిల్ , నియోజకవర్గ కన్వీనర్ అముడల అరుణ ,ఓదెల మండల అధ్యక్షుడు పల్లె రాకేష్ , మండల ప్రధాన కార్యదర్శి బండ నిఖిల్, సుల్తాన్ బాద్ మండలం అధ్యక్షుడు బోయన్ రంజిత్ ఓదెల మండల ఉప అధ్యక్షుడు భిరం రావి సుల్తానాబాద్ మండల ఉపాధ్యక్షుడు కొల్లూరి నర్సన్న , తోపాటు యాదవ కుల సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ప్రతి విజయంలో మహిళలు కీలకపాత్ర వహించాలి

-తాసిల్దార్ ఆరిఫుద్దీన్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చి 06 అక్షరం న్యూస్:** ప్రతి విజయంలో మహిళల కీలకపాత్ర వహించారు అని కమాన్పూర్ తహసిల్దార్ హరిఫుద్దీన్ అన్నారు బుధవారం కమాన్ పూర్ మండలంలోని రొంపికుంట గ్రామంలో హమాలీ భవనంలో కమాన్ పూర్ మండలంలోని వివిధ గ్రామాల అంగన్ వాడి టీచర్ ల ఆధ్వర్యంలో మహిళలకు బహుమతి ప్రదానోత్సవం చేశారు గత రెండు రోజులుగా మహిళలకు వివిధ క్రీడా పోటీలను నిర్వహించారు ఆయా క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు కమాన్పూర్ తహసిల్దార్ హరిఫుద్దీన్ ఇన్చార్జ్ ఎంపీడీవో ఉమేష్ తాజా మాజీ సర్పంచ్ కటకం రవీందర్ నాయకులు భద్రపు శంకర్ అంగడివాని సూపర్వైజర్ లక్ష్మి తదితరులు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ఆరిపోద్దిని మాట్లాడుతూ మహిళలు వంటింట్లోకే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణించాలని పేర్కొన్నారు రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని కోరారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మహిళలు చైతన్యవంతులుగా ఎదగాలని అన్నారు ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు గుమ్మడి శారద లక్ష్మీ రబియా అమల మని రాజకుమారి జయసుధ పద్మ తదితరులు పాల్గొన్నారు?.

## రఘునాథపల్లి మండల ప్రెస్ క్లబ్ కమిటీ ఎన్నిక



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరంన్యూస్), మార్చి6:** మండల కేంద్రంలోని ఏఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో మండల ప్రెస్ క్లబ్ కమిటీని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యకుడిగా ఆకుల మహేష్, ప్రధాన కార్యదర్శిగా కందుల అనిల్, కోశాధికారిగా కొన్నె సతీష్ ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికయిన ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో పాటు కోశాధికారి మాట్లాడుతూపాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారించడానికి అంకిత భావంతో పని చేస్తామని అన్నారు. ఇటీవల గుండె పోటుతో మృతి చెందిన మండల పాత్రికేయుడు రాసమల్ల యాకస్వామికి సంతాప సూచకంగా మండల పాత్రికేయులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో దస్తగిరి, పుల్ల రవి. బంద రవిందర్, రాజు, శివరాం, సుంకరి శ్రీనివాస్, స్వామి కొలుపుల రవి, కృష్ణమూర్తి, మల్లేష్, మేకల రవిందర్, జగన్, అజిత్, రంజిత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మట్టా రాగమయిని సన్మానించిన గురుస్వామి కుటుంబసభ్యులు..



**ఖమ్మం/ తల్లాడ మార్చి 6 (అక్షరంన్యూస్):** సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయిదయానంద్ ని పస్తం గురుస్వామి దంపతులు కుటుంబ సమేతంగా ఆమెను సన్మానించారు. బుధవారం తల్లాడ లో సిసిరోడ్డు ప్రారంభోత్సవానికి హాజరైన ఆమెను దేవాలయం వద్ద శాలువాలతో సన్మానించి సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మా ప్రాంతంలో సీసీ రోడ్లు లేక అనేక అవస్థలు పడుతున్నామని, దీన్ని గుర్తించి సీసీ రోడ్డు మంజూరు చేసినందుకు ఆమెకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దిరామయ్య, సత్తిబాబు, పలువురు నాయకులు ఉన్నారు.

## నేడు ఎస్ఆర్ కన్వెన్షన్‌లో మహిళా దినోత్సవ వేడుకలు..

**ఖమ్మం/తల్లాడ మార్చి 6 (అక్షరంన్యూస్):** ఖమ్మం :అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో ఈనెల ఏడవ తేదీన గురువారం ఉదయం పది గంటలకు మహిళాదినోత్సవ వేడుకలను నిర్వహించనున్నారు. కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం శక్తి సూపర్ షీ జిల్లా కోఆర్డినేటర్ హారిక నాయుడు ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరగనున్నాయి. ఈ మేరకు ఆమె బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. వేడుకల్లో భాగంగా మహిళామణులకు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ మహిళా నేతలు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆమె కోరారు.

# మహిళలకు బిజెపి ప్రభుత్వం పెద్దపీట

- నరేంద్ర మోడీ సందేశాన్ని వర్చువల్గా వీక్షించిన మహిళలు





**పెద్దపల్లి టౌన్ మార్చి 06 అక్షరం న్యూస్:** భారతీయ జనతా పార్టీ జాతీయ శాఖ నిర్ణయం మేరకు పెద్దపల్లి పట్టణ కేంద్రంలో అమర్ చంద్ కళ్యాణమండపంలో సమావేశం నిర్వహించడం జరిగింది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సందేశాన్ని వర్చువల్గా మహిళలకు వినిపించడం జరిగింది ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా నరేంద్ర మోడీ ప్రభుత్వం మహిళలకు చేస్తున్నటువంటి అభివృద్ధి పనులు అన్నిటిని కూడా సాక్షాత్తు ప్రధానమంత్రి వారికి వివరించడం జరిగిందని ముఖ్యంగా ముస్లిం మహిళలకు ట్రిబుల్ తలాక్ కారణంగా జీవితాలు నష్టపోతున్న సందర్భంలో ఆ చట్టాన్ని రద్దుచేసి ముస్లిం మహిళలకు బాసటగా నిలిచారాని అదే విధంగా ఆడపిల్ల పుడితే భారంగా భావించేటటువంటి రోజుల్లో ప్రతి పుట్టిన ఆడపిల్లకు బాసటగా నిలిచి నరేంద్ర మోడీ ప్రభుత్వం భేటీ పడావో బేటి బచావో కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది అన్నారు అదేవిధంగా రక్షణ రంగంలో త్రివిధ దళాల్లో మహిళలకు భాగస్వామ్య కల్పించి వారి శక్తిని ప్రపంచానికి చాటిన ఘనత నేడు భారతీయ జనతా పార్టీ ప్రభుత్వానికి నరేంద్ర మోడీకి దక్కుతుంది అన్నారు అదేవిధంగా చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించి మహిళలను రాజకీయంగా అభివృద్ధి చేసేటువంటి కార్యక్రమాన్ని తీసుకున్నది నరేంద్ర మోడీ ప్రభుత్వం అని ఈ సందర్భంగా మహిళలకు వివరించారు అనేక రంగాలలో అభివృద్ధి చెందుతున్నటువంటి మహిళలకు ఫ్లాష్ లైట్ ల ద్వారా అభివాదం తెలియజేసి వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ వెంకటేశ్వర గౌడ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షీలారపు పర్వతాలు అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రూపురెడ్డి ఆదిరెడ్డి బిజెపి సీనియర్ నాయకులు పోల్సాని సంపత్ రావు తోడుపునూరి కృష్ణమూర్తి తంగెడ రాజేశ్వరరావు మండల అధ్యక్షులు మేకల శ్రీనివాస్ కావేటి రాజగోపాల్ కోదాటి రమణారావు సంపత్ ఈర్ల శంకర్ ఎర్రోళ్ల శ్రీకాంత్ పెంజర్ల రాకేష్ ఉప్పు కిరణ్ గుడ్ల సతీష్ వేల్పుల రమేష్ పోగుల రాజు రమేష్ మణిదీప్ లక్ష్మి పుష్ప మదవి శ్రీలత పలువురు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఉచితంగా ఎల్ఆర్ఎస్‌ను అమలు చేయాలి



- జీవో నెంబర్ 59,58 కొనసాగించాలని నిరసన దీక్ష
- కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో ఒక మాట ప్రభుత్వంలో మరో మాట

**పెద్దపల్లి టౌన్ మార్చి 06 అక్షరం న్యూస్:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ ఫీజు వసూలుకు నిర్ణయం తీసుకుందో దానికి నిరసనగా మరియు అదేవిధంగా జీ.వో నెంబర్: 58%ఽ%59 ద్వారా ప్రభుత్వ భూములలో నివాసం ఏర్పరచుకొని నివసిస్తున్న పేద ప్రజల క్రమబద్ధీకరణ కార్యక్రమన్ని దాన్ని కొనసాగించకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టడం జరిగింది తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు మరియు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపుమేరకు పెద్దపల్లి పట్టణంలో పెద్దపల్లి నియోజకవర్గ ఇన్చార్జి మరియు మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన దీక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ నిరసన దీక్షకు నియోజకవర్గ వ్యాప్తంగా రైతులు బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు అభిమానులు కార్యకర్తలు యువకులు హాజరై దీక్ష కార్యక్రమంలో పాల్గొని వారి నిరసన తెలపడం జరిగింది అనంతరం సుల్తానాబాద్ ఎంపీపీ బాలాజీ రావు మరియు ఇతర ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ 25 లక్షల 43 వేల మంది లబ్ధిదారుల నుంచి దాదాపు 20వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం వసూలు చేయాలని నిర్ణయించిందో ఆ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని అలాగే వెంటనే ప్రభుత్వమే ఫ్రీ'గా ఎల్ఆర్ఎస్ ను అమలు చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా జీ.వో నెంబర్: 58%ఽ%59 బిఆర్ఎస్ ప్రభుత్వం ఏదైతే చేపట్టిందో అట్టి జీ.వోను కొనసాగించి పేద ప్రజలకు ఒక భరోసాని కల్పించి వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది మరియు పెద్దపల్లి నియోజకవర్గంలో ఇసుక లారీలు ఆగలేదని పొలాలకు పూర్తిస్థాయిలో నీరు అందాలని నియోజకవర్గంలో అమలు చేస్తున్న గ్యారెంటీలలో చాలామంది లబ్ధిదారులను ఎంపిక చేయడం లేదని అనేక అబద్ధాలు ఆడి అలవికాని హామీలు ఇచ్చి నేడు వాటిని అమలు చేయలేక తిరిగి అబద్ధాలు ఆడుతున్న వారిని ప్రజలు గమనిస్తున్నారన్నారని వారు అన్నారు ఈకార్యక్రమంలో నియోజకవర్గంలోని ఎంపిపీలు బండారు స్రవంతి శ్రీనివాస్ తానిపర్తి స్రవంతి మోహన్రావు నూనేటి సంపత్ పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్ సుల్తానాబాద్ శ్రీరాంపూర్ ఓదెల పెద్దపల్లి జూలపల్లి ఎలిగేడు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మార్క్ లక్ష్మణ్ నిదానపురం దేవయ్య వెంకట్ రెడ్డి పురం ప్రేమ్చందర్రావు సుల్తానాబాద్ మరియు పెద్దపల్లి మునిసిపల్ కౌన్సిలర్లు పిఎసిఎస్ అధ్యక్షులు ఎంపిటిసిలు సర్పంచులు ఇతర ప్రజాప్రతినిధులు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం..





- పాఠశాల సమస్యలను గాలికి వదిలేసిన విద్యాశాఖ అధికారులు..
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు..

**జఫర్ గడ్, మార్చి06, అక్షరం న్యూస్ :** జనగామ జిల్లా జఫర్గడ్ మండలంలోని తీగారం గ్రామంలో ఉన్న ఎంపియూపిఎస్ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో భాగంగా జిల్లా సహాయ కార్యదర్శి యాకన్న రాథోడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం వారు పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతూ వారి సమస్యలను తెలుసుకున్నారు.పాఠశాలలో సరైన భోజన సౌకర్యాలు లేక విద్యార్థులు తమ ఇంటి వద్ద నుంచే టిఫిన్ బాక్స్ లు తెచ్చుకుంటునారని అలానే మూత్రశాలలు అపరిశుభ్రంగా ఉండడం వల్ల విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలో విద్యార్థులతో పాఠశాల ఆవరణ ఊడిపిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వ అధికారులు డిమాండ్ చేశారు.అలాగే ఉదయం పూట అల్పాహారం సరైన రితుల్లలో పెట్టకుండా వారు ఇష్టానుసారంగా టిఫిన్ పెట్టడం సరైనది కాదని అన్నారు.పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించ కపోతే విద్యార్థులతో వారి తల్లిదండ్రులతో ధర్నాలకు దిగుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పోటీల్లో పాల్గొన్న మహిళా ఉద్యోగులకు ప్రత్యేక అభినందనలు

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ
- క్రీడా పోటీలలో గెలుపొందిన ఉద్యోగులకు బహుమతులు అందజేసిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్



**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి -06 అక్షరం న్యూస్:** మహిళా దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన క్రీడా పోటీలలో పాల్గొన్న మహిళ ఉద్యోగులను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అన్నారు. బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూ,లి ప్రతి సంవత్సరం మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించే క్రీడా పోటీల వల్ల మహిళా ఉద్యోగులకు మంచి రిఫ్రెష్మెంట్ లభిస్తుందని, దీనివల్ల సంవత్సరం మొత్తం మరింత ఉత్సాహంతో విధులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మహిళా దినోత్సవ వేడుకలను మార్చి 7న అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని, ఇందులో ఉత్తమ ప్రతిభ కనబర్చిన మహిళా ఉద్యోగులను సన్మానిస్తామని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హాజరుకావాలని అదనపు కలెక్టర్ సూచించారు. మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా నగదు బహుమతి ప్రకటించారని అదనపు కలెక్టర్ తెలిపారు. అనంతరం క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి నగదు బహుమతితో పాటు మెమెంటోళ్లను అదనపు కలెక్టర్ అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిఎన్జీవో అధ్యక్షుడు బొంకురి శంకర్, ఉపాధ్యక్షులు అనిత, కోశాధికారి శ్రీనివాస్, సందీప్ రెడ్డి,మహేందర్ రెడ్డి, సురేష్, కొమురయ్య, స్వప్న, ప్రవీణ్ , మహిళా ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

- ఎస్సై రవి యాదవ్..

**జఫర్‌గడ్, మార్చి06, అక్షరంన్యూస్ :** అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై రవి యాదవ్ అన్నారు.అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్ఐ రవి యాదవ్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..జఫర్ గడ్ మండలంలోని కొనాయిచెలం గ్రామానికి చెందిన ఉప్పలయ్య 7.క్వింటాల్ రేషన్ బియ్యాన్ని అక్రమంగా అతని ఇంటి ఆవరణలో నిల్వ చేసి ఉంచగా నమ్మదగినా సమాచారం మేరకు తనిఖీ నిర్వహించి పట్టుకున్నట్లు తెలిపారు. అలాగే పట్టుకున్న బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.అదేవిధంగా ఉప్పలయ్యపై కేసు నమోదు చేసినట్లు ఆయన వివరించారు. ఎవరైనా అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తే చట్టారీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే మట్టా రాగమయికి వినతి..



**ఖమ్మం/తల్లాడ మార్చి 6 (అక్షరంన్యూస్):** పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ కి పంచాయతీ సిబ్బంది కార్మికులు వినతిపత్రం అందించారు. బుధవారం తల్లాడకు వచ్చిన సందర్భంగా ఆమెను కలిసి వినతిని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు మల్టీ పర్పస్ విధానం కాకుండా నెలవారి వేతనాలు మంజూరు చేయాలని వినతులో పేర్కొన్నారు. అదేవిధంగా పంచాయతీ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. బిల్ కలెక్టర్లను పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలని, సమ్మె చేసిన కాలంలో వేతనాలను విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది సంఘసాని శ్రీహరి, వేలాద్రి, చాంద్ పాషా, బాబురావు, శంకర్, బాలరాజు, మల్లిక, విజయ, ధనమ్మ, లక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో ధరణి సమస్యలపై రైతు సంఘం సర్వే..



**ఖమ్మం/తల్లాడ మార్చి 6 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలం నూతనకల్లో తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో ధరణి సమస్యలపై ఇంటింటి సర్వే చేశారు. డిజిటల్ పేరుతో ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి రైతులకు సమస్యగా మారిందని ప్రతి రైతుకు ధరణి సమస్య ఉంది పాత పట్టాదారు పాస్ బుక్ ఉన్న, ఆన్లైన్ లో ఉన్న పంజరాయి భూములు వక్ఫ్ భూములు గట్టు భూములకు, ఇనాం భూములకు, మాన్యాలకు, పొజిషన్లో ఉన్న భూములకు అలాగే సాగులో ఉన్న భూమికి సర్వేనెంబర్ కు తేడాలు ఉన్నాయని తదితర కారణాలు రైతు సంఘం దృష్టికి వచ్చినాయి . ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ మాట్లాడుతూ వాస్తవ సాగుదారులందరికీ సమగ్ర భూ సర్వే నిర్వహించి ధరణిలో చేర్చి డిజిటల్ పాస్ పుస్తకాలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భూమి ఉండి ధరణి సమస్యల ఫలితంగా రైతుబంధు బ్యాంకు రుణాలకు అర్హత లేకపోవడంతో ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించటం వలన రైతులు నష్టపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతు సమస్యలపై దృష్టి సారించి వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు సేలం సత్యనారాయణరెడ్డి, నల్లమోతు మోహన్ రావు, అయినాల రామలింగేశ్వర రావు, కళ్యాణపు కృష్ణయ్య, కళ్యాణపు నాగేశ్వరరావు, చల్లా నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## అమర్లపూడి అమృతమ్మకు సిపిఎం పార్టీ నాయకులు నివాళి..



**ఖమ్మం/ తల్లాడ మార్చి 6 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలం అన్నారుగూడెంలో సిపిఎం సానుభూతి పరురాలు అమర్లపూడి అమృతమ్మ మరణ వార్త తెలుసుకొని పార్టీ జిల్లా వర్గ సభ్యులు బొంతు రాంబాబు అయినాల రామలింగేశ్వరరావు, పార్టీ మండల కార్యదర్శి నల్లమోతు మోహన్ రావు, పులి వెంకట నరసయ్య, తాళ్లూరి రాములు జానీ నాగులు, అన్నారుగూడెం కాంగ్రెస్ నాయకులు మారెళ్ళ మల్లికార్జున్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ అమృతమ్మ చిన్ననాటి నుంచి ఎర్రజెండా అభిమాని కుటుంబ సభ్యులందరినీ ఎన్ని ఆటంకాలు వచ్చినా ఎర్రజెండా బాటలో నడిపించారని ఆమె మరణం పార్టీకి తీరని లోటు అని కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు.

## బదిలీపై వెళ్లిన ఎస్సైని సన్మానించిన మాజీ సర్పంచ్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చి 06 అక్షరం న్యూస్:** రామగిరి మండల ఎస్సైగా గత మూడు సంవత్సరాలుగా నిధులు నిర్వహించి రామగిరి మండల ప్రజల ప్రేమ ఆపేత చురుగొని కరోనా సమయంలో కూడా స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించి బదిలీపై వెళ్తున్న ఎస్ఐ కటికే రవి ప్రసాద్ ని బుధవారం నాగేపల్లి తాజా మాజీ సర్పంచ్ కొండవేన ఓదెలు యాదవ్ శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గద్దల శంకర్ ,ఆలయ కమిటీ చైర్మన్ వేగోలపు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ చిట్టెంపెల్లి అనిల్ కుమార్, కొండవేన ప్రభాకర్ యాదవ్ తదితరు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌పై భారత్ రాష్ట్ర సమితి పార్లమెంటరీ పార్టీ నేత, లోకసభ పక్ష నేత స్పందన



**ఖమ్మం/ తల్లాడ మార్చి 6 (అక్షరంన్యూస్):** నేడు ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ పూర్తి నీరాస నిస్పృహ తో కుడి ఉంది.

**మొత్తం 47 కోట్ల 66 లక్షల బడ్జెట్...**

బడ్జెట్ ప్రసంగం సొంత డబ్బా లాగా ఉంది. అది చేశాం, ఇది చేశామని లేనిపోని గొప్పలు చెప్పే ప్రయత్నం చేశారు. నిర్మలా ప్రసంగం బడ్జెట్ ప్రసంగం రాజకీయ ప్రసంగాన్ని తలపించింది కానీ ఏ వర్గాన్ని సంతృప్తి చిందించ లేకుండా పోయింది. నిర్మలా ఆశలు రేకెత్తించే బడ్జెట్ పెడుతారనుకుంటే, గతంలో లాగే నిరాశ ల్లోకి నెట్టేసే బడ్జెట్ పెట్టారు. ఒక్క కొత్త సంక్షేమ పథకం గురించి కూడా బడ్జెట్ లో ప్రస్తావన చేయలేదు. దేశంలో ద్రవ్యోల్బనం, నిరుద్యోగం పతాక స్థాయికి చేరుకున్నాయి. నియంత్రణ చేసే దిశగా బడ్జెట్ లో ఎలాంటి ప్రస్తావన లేదు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరిచే ప్రణాళిక లేదు, ఉద్యోగాల ప్రస్తావన లేదు, రైతులు, వ్యవసాయం కు ఉపయోగ పడే విషయాలు లేవు. మధ్యంతర బడ్జెట్ లో సామాన్యులకు, ఉద్యోగులకు ఎలాంటి ఊరట లేదు. పన్నుల విషయం ఎలాంటి మార్పు లేదనీ చెప్పి అన్ని వర్గాల వారిని ఉసూరుమనిపించారు.

ఆదాయ పన్ను సంబంధించి స్టాండర్డ్ deduction సవరణ లేదు. ద్రవ్యోల్బణం పెరుగుదలకు అనుగుణంగా సవరణ చేస్తారని 5 ఏళ్ల నుండి ఉద్యోగులు ఎదురు చూస్తున్నారు. ఈసారి కూడా వారికి తీవ్ర నిరాశే ఎదురైంది. గత పది ఏళ్లల్లో ప్రత్యక్ష పనులు రాబడి మూడింతలు అయినట్లు స్వయంగా నిర్మల సీతారామన్ గారే చెప్పారు. అలా వచ్చిన రాబడిని పేదల సంక్షేమం కోసం ఖర్చు చేసేందుకు మోడీ ప్రభుత్వం సుముఖంగా లేనట్లు కనిపిస్తున్నది. పిఎం కిసాన్ సాయం పెంచుతారని రైతులు అనుకున్నారు. 5 ఏళ్ల క్రితం 2019 మధ్యంతర బడ్జెట్ లో మొదలు పెట్టారు. అప్పటి నుండి 6 వేలు మాత్రమే ఇస్తున్నారు. రైతు ఖర్చులు పెరిగాయి, పెట్టుబడి పెరిగింది. పెంచుతారని అనుకుంటే రైతులకు నిరాశే ఎదురైంది.

2022-23 నాటికి రైతుల ఆదాయం డబుల్ చేస్తామని చెప్పారు. ఒక్క మాట కూడా ఈరోజు ప్రస్తావించలేదు. వ్యవసాయ రంగానికి తక్కువ కేటాయింపులు (1.27 లక్షల కోట్లు) చేసి, వ్యవసాయ రంగానికి, రైతులకు మొండి చేయి చూపారు. డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. సామాన్యుడిపై భారం తగ్గించే ప్రయత్నం చేయలేదు. నల్లధనాన్ని తెచ్చి ప్రతి ఒక్కరి అకౌంట్లో 15 లక్షలు వేస్తామని ఎన్నికల సమయంలో చెప్పారు. ఇప్పటికీ అమలు కాలేదు. బడ్జెట్ ప్రసంగంలో ఆ ప్రయత్నం గురించి చెప్పలేదు. ఆయుష్మాన్ భారత్ పథకం కింద అందించే కవరేజ్ 10 లక్షలకు పెంచుతారని పేదలు ఎదురు చూశారు. కానీ పెంచలేదు.

ఎప్పటిలాగే తెలంగాణకు మరోసారి మొండి చేయి చూపారు. విభజన హామీల అమలు, హక్కుగా రావాల్సిన నిధుల గురించి ఎక్కడా ప్రస్తావన లేదు. మొత్తంగా ఎన్నికల వేళ ప్రచారం చేసుకునేందుకు బడ్జెట్ ప్రసంగాన్ని వాడుకున్నారు తప్ప, దేశ ప్రజల భవిష్యత్తుకు ఎలాంటి భరోసా లేదు.

# వివిధ కార్యక్రమాలలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మైకల మల్లిబాబు యాదవ్...





**ఖమ్మం/తల్లాడ మార్చి 6 (అక్షరంన్యూస్):** కామేపల్లి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ బుధవారం వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం పండితాపురం గ్రామ నివాసి ధరావత్ ప్రేమ్ కుమార్ దశదిన కర్మకు హాజరై పూలమాలవేసి ఘన నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించిన ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్. వారి తోపాటు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోతు నరసింహ నాయక్ మేకల మల్లికార్జున రావు భూక్య నాగేంద్రబాబు బాదావత్ నాగరాజు బానోతు వీర నాగులు బానోతు లక్ష్మ దేరంగుల తిరపయ్య తురక బిక్షం ధరావత్ శీను బానోతు రామా బాధవత్ సైదులు సాయి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు. మద్దులపల్లి గ్రామానికి చెందిన జక్కుల నాగయ్య కుమార్తె విజయ, వీరబాబు వివాహానికి ముఖ్య అతిథిగా మల్లిబాబు యాదవ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. దీంతోపాటు కొత్త లింగాల గ్రామానికి చెందిన సోందు కుమారుల షేక్ నిహాజ్ , హఫీజ్. ల హఖీఖా వేడుకలకు హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి ,లింగాల ఎంపిటిసి రాంరెడ్డి జగన్నాథరెడ్డి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయ్, శ్రీనివాస్, బర్రె విజయ్, దాసరి భద్రయ్య, రాసాల కృష్ణ, జక్కుల వెంకటేష్, రాసాల మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సమానత్వం ఇంటి నుంచే ప్రారంభం కావాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- విద్య, ఆహారం, ఆర్థిక అంశాలలో మహిళలను సమానంగా చూడాలో
- బాలికల ఆశయ సాధనకు మనమంతా తోడ్పాటు అందించాలి
- 10వ వార్డులో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి -06 అక్షరం న్యూస్ :** మహిళా సమానత్వం మన ఇంటి నుంచే ప్రారంభం కావాలని, మన ఇంట్లో కొడుకుతో సమానంగా కూతురును చూసినప్పుడు మహిళా సాధికారత సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లిలోని సాయి గార్డెన్స్ లో 10వ వార్డ్ కౌన్సిలర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి మన సమాజం నిజంగా అభివృద్ధి చెందాలంటే అన్ని రంగాలలో మహిళలు వృద్ధిలోకి వచ్చి తమ పాత్ర పోషించాలని అన్నారు. మహిళలను సమానంగా చూడటం మన ఇంటి నుంచే ప్రారంభం కావాలని అన్నారు. మన ఇంట్లో కొడుకుతో సమానంగా కూతురును పెంచాలని, బాలికలను కొన్ని రంగాలకు మాత్రమే పరిమితం చేయవద్దని , మగవారితో సమానంగా వారికి క్రీడలు , సైన్యం, మొదలగు రంగాలలోపాల్గొనేందుకు అవకాశం కల్పించాలని కలెక్టర్ తెలిపారు. మన ఇంటిలో ఆహారపు అలవాట్లలో సైతం ఎటువంటి భేదం చూపించవద్దని కలెక్టర్ సూచించారు. విద్య, ఆహారం, ఆర్థిక అంశాలలో మహిళలను సమానంగా చూడాలని కలెక్టర్ తెలిపారు. మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యం సాధించాలని, దానితోనే మిగిలిన రంగాలలో అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల సందర్శన సమయంలో బాలికలకు అనేక ఆశయాలు ఉండటం గమనించానని, వాటిని నెరవేర్చుకోవడంలో బాలికలకు బాలురతో సమానంగా మనమంతా తోడ్పాటు అందించాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ మాధవి, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఖమ్మంకు కేటీఆర్, నామ..



- పలు కార్యక్రమాల్లో పాల్గొననున్న ఎంపీ నామ...

**ఖమ్మం/ తల్లాడ మార్చి 6 (అక్షరంన్యూస్):** బీఆర్ఎస్ పార్టీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు గురువారం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తో కలిసి ఖమ్మం నగరంలో విస్తృతంగా పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొంటారని ఎంపీ క్యాంప్ కార్యాలయం బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఉదయం 10 గంటలకు మామిళ్ల గూడెంలోని వీవీసీ ఫంక్షన్ హాలులో ఖమ్మం పార్లమెంట్ కు సంబంధించిన ఏడు నియోజకవర్గాల ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో కేటీఆర్తో కలిసి నామ పాల్గొంటారు.అలాగే సాయంత్రం 4.30 గంటలకు ఖమ్మం బైపాస్ రోడ్ లోని గాయత్రి గ్రౌండ్ లో జరిగే రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అభినందన , కృతజ్ఞత సభలోను, స్థానికంగా జరిగే పలు కార్యక్రమాల్లో నామ నాగేశ్వరరావు పాల్గొంటారు.ఈ కార్యక్రమాల్లో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర , బండి పార్థసారధి రెడ్డి, ఎమ్మెల్సీ, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూధన్, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, అన్ని నియోజకవర్గాలకు చెందిన పార్టీ ప్రజాప్రతి నిధులు, నాయకులు కార్యకర్తలు హాజరయ్యే ఈ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీ క్యాంప్ కార్యాలయం కోరింది.



# కుమారుడి వివాహ ఆహ్వాన పత్రికను అందజేసిన ఎంపీ నామ

**ఖమ్మం /తల్లాడ మార్చి 6 (అక్షరంన్యూస్):** ఈ నెల 15వ తేదీన జరిగే తన రెండో కుమారుడు భవ్య తేజ - శేష మన్నో జ్యోతి ల వివాహానికి హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించాలని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు బుధవారం హైదరాబాద్ లో మాజీ సీఎం కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రులు కేటీఆర్, తన్నీరు హరీష్ రావు లను వారి వారి స్వగృహాల్లో వ్యక్తిగతంగా కలిసి వివాహ మహోత్సవ పత్రికను అందజేసి, ఆహ్వానించారు. కుటుంబ సమేతంగా వచ్చి కొత్త జంటను దీవించాలని నామ నాగేశ్వరరావు ఈ సందర్భంగా వారిని కోరారు. నామ వెంట వారిద్దరి కుమారులు నామ పృధ్వీ తేజ, నామ భవ్య తేజ ఉన్నారు.







# ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తాం..

**తల్లాడ మండలంలో 3.50 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే మట్టా రాగమయి**

**- మంత్రుల సహకారంతో పట్టుబట్టి నిధులు తీసుకొచ్చా..**

**- అన్నారుగూడెంలో సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి..**



**ఖమ్మం/తల్లాడ మార్చి 6 (అక్షరంన్యూస్):** తెలంగాణలో నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామని సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పేర్కొన్నారు. బుధవారం తల్లాడ మండలంలో 3.50 కోట్ల అభివృద్ధి పనులకు ఆమె శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. పినపాక, మంగాపురం, నారాయణపురం, మల్లవరం, అన్నారుగూడెం, రామచంద్రపురం గ్రామాల్లో ప్రారంభోత్సవాలు ఆమె చేతులమీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నారుగూడెంలో మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాకు చెందిన రాష్ట్ర మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుల సహకారంతో పట్టుబట్టి నియోజకవర్గానికి అధికంగా నిధులు తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ ఒక్క రోజే తల్లాడ మండలంలో 3న్నర కోట్లకు ప్రారంభం చేశానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు కూడా హామీలను అమలు చేసుకుంటూ వస్తుందన్నారు. 5వ హామీగా ఈ నెల 11న భద్రాచలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని లాంచనంగా ప్రారంభిస్తారని తెలిపారు. నియోజకవర్గానికి కూడా గృహలక్ష్మీ ద్వారా 3500 ఇండ్లు మంజూరయ్యాయని, అర్హులైన పేదలను గుర్తించి వారికి అందిస్తామని తెలిపారు. ప్రభుత్వం పెద్దలందరితో మాట్లాడి రానున్న రోజుల్లో కూడా అందరి సహకారంతో సత్తుపల్లి నియోజక వర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దానని సందర్భంగా ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కొండపల్లి శ్రీదేవి, పంచాయతీరాజ్ ఏఈ అశోక్, ఎస్సై కొండలరావు, ఎంపీటీసీలు దగ్గుల రఘుపతి రెడ్డి, గోవిందు విజయమ్మ, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, మాజీ సర్పంచులు మారెళ్ళ మమత, పొట్టేటి సంధ్యారాణి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మారెళ్ళ లక్ష్మణరావు, దుండేటి వీరారెడ్డి వేమిరెడ్డి, కృష్ణారెడ్డి, గుర్రం శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షుడు దగ్గుల నాగిరెడ్డి, బొడ్డు వెంకటేశ్వరరావు, బొడ్డు రామ్ లక్ష్మణ్, పస్తం గురుస్వామి, మాజీ ఎంపిటిసి తాళ్ల జోసెఫ్, తుమ్మలపల్లి రమేష్, మారెళ్ళ మల్లికార్జునరావు, మాజీ ఉపసర్పంచ్ గోవిందు భాగ్యమ్మ, పొన్నం కృష్ణయ్య, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కోసూరు వెంకటేశ్వరరావు, గోవిందు సురేష్ తదితరులు పాల్గొన్నారు.





# విద్యుత్ సేవలను అంకితభావంతో అందించాలి

**- విద్యుత్ వినియోగదారులకు సత్వర న్యాయం**

**- వరంగల్ సిజిఆర్ఎఫ్ చైర్ పర్సన్ తిరుమలరావు**



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) మార్చి 6 :** విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వినియోగదారులు ఫోరంను సంప్రదిస్తే సత్వరం న్యాయం చేస్తామని వరంగల్ ఎన్పీడీసీఎల్ కన్స్యూమర్ గ్రీవెన్స్ రిడ్రసల్ ఫోరం (సీజీఆర్ఎఫ్) చైర్పర్సన్ తిరుమలరావు అన్నారు. బుధవారం మండలంలోని ఖిలాషాపూర్ సబ్ స్టేషన్ ఆవరణలో రఘునాథపల్లి, నర్మెట, తరిగొప్పుల మండలాల విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదికలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి విద్యుత్ ఫోరం ఏర్పాటు చేయనైందన్నారు. జటిలమైన విద్యుత్ సమస్యలు ఉన్నా పరిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, విద్యుత్ హెచ్చుతగ్గు సమస్యలు, మీటరు సమస్య, కొత్త సర్వీసుల నిరాకరణ, ట్రాన్స్ఫార్మర్ ఓవర్లోడ్, ఎల్ కేటగిరి మార్పు తదితర సమస్యలు ఉంటే ఫోరంను సంప్రదిస్తే పరిష్కరిస్తామన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గృహజ్యోతి పథకం కింద అర్హులైన ప్రతి వినియోగదారుకు ఉచిత విద్యుత్ అందిస్తామని, 0 బిల్లింగ్ రాని వినియోగదారులు ఎంపీడీవో కార్యాలయంలో తప్పులను సరి చూసుకొని సవరణచేసుకోవాలని కోరారు, విద్యుత్ సమస్యల పరిష్కార వేదికలో వినియోగదారుల సమస్యలను చైర్ పర్సన్ కు పిర్యాదు చేశారు సమావేశంలో ఫైనాన్స్ మెంబర్ ఆర్ చరణ్ దాస్, కమిటీ మెంబర్ నరేందర్, డి లక్ష్మీనారాయణ రెడ్డి, ఏ ఎస్ ఓ జయరాజ్, ఏడిఈ మనోహర్ రెడ్డి, ఖిలాసాపురం రఘునాథపల్లి, తరిగొప్పుల. నర్మెట ఏఈలు రవీందర్, రాహుల్,నరసింహులు, నాగేందర్, ఏ ఏ ఓ హనుమంతు, వేణు, వీరాంజనేయులు, వెంకటయ్య, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్‌కి రాజ్ ఠాకూర్ సేవ సమితి శుభాకాంక్షలు



**జ్యోతి నగర్ మార్చి 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రామగుండం నగరపాలక కార్పొరేటర్ సనా పక్రుద్దీన్ ని రాష్ట్ర ప్రభుత్వ అనుబంధ "తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ సభ్యురాలు గా నియామిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.తన నియామకానికి సహకరించిన రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ కి సనా పక్రుద్దీన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎం ఎస్ ఠాకూర్ సెవా సమితి నిర్వాహకులు అశ్ర ఫ్ బృందం ఆధ్వర్యంలో సనా పక్రుద్దీన్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## వైరా నుండి స్థానాల లక్ష్మీపురంకు ప్రత్యేక బస్సులు..



**ఖమ్మం/ తల్లాడ మార్చి 6 (అక్షరంన్యూస్):** మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం నుండి వైరా నుండి స్థానాల లక్ష్మీపురంనకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు మధిర డిపో మేనేజర్ డి.శంకర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. స్థానాల లక్ష్మీపురం నందు ప్రతి సంవత్సరం వేల మంది భక్తులు పుణ్య స్థానాలు ఆచరిస్తూంటారని,ఈ కార్యక్రమంలో భాగంగా మధిర డిపో వారు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా వైరా పాత బస్టాండ్ నుండి కొత్త బస్టాండ్ మీదుగా స్థానాల లక్ష్మీపురం నకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామన్నారు. ఈ బస్సులు శుక్రవారం తెల్లవారుజాము నుండి ప్రతి 10 నిమిషాలకి ఒక బస్సు చొప్పున స్వామి వారి కళ్యాణం పూర్తి అయ్యేవరకు తిరుగుతాయని తెలిపారు. భక్తులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకొని సంస్థ అభివృద్ధికి తోడ్పాడాలని సూచించారు.

## ఉరి వేసుకొని గృహిణి ఆత్మహత్య



జనగామ జిల్లా/ రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) మార్చి6:మానసిక భయాందోళనకు గురై గృహిణి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మం డలంలోని ఖిలాషాపూర్ గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. ఖిలాషాపూర్ గ్రామంలో యామంకి రాధిక (32) అనే గృ హిణి ఇంట్లో ఎవరు లేని సమయంలో మానసిక భయాందోళనకు గురై ఇంట్లోని సీలింగ్ ఫ్యాన్ కు చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసుల కథనం ప్రకారం.. బచ్చన్నపేట మండలానికి చెందిన పోచంపల్లి శ్రీనివాస్ చెల్లెయిన రాధికకు మండలంలోని ఖిలాషాపూర్ కు చెందిన యామంకి సుధాకర్ తో 15 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. మృత రాలు ఈ రోజు మధ్యాహ్నం తన అన్న అయిన పోచంపల్లి శ్రీనివాస్ కు ఫోన్ చేసి మా ఇంటి పక్కన ఉన్న ఉమేష్ అన్న దివంగత చెల్లె నాకు రాత్రి కలలోకి వచ్చి తన దగ్గరికి రమ్మంటుందని. అన్న నాకు భయంగా ఉందని భయాందోళనకు గురవుతూ మాట్లాడిందని శ్రీనివాస్ రోదిస్తు తెలిపాడు. మృతురాలికి కుమారుడు చరణ్ తేజ, కూతురు భూమిక ఉన్నారు. మృతురా లి అన్న శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి.నరేష్ తెలిపారు.

## గృహజ్యోతికి అర్హులైన వారందరు తమ వివరాలను తెలపాలి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) మార్చి 6:** గృహజ్యోతి పథకం కింద తెల్ల రేషన్ కార్డు కలిగిన వారందరు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్త పొందేందకు అర్హులని, ఇప్పటి వరకు తమ పేరును నమోదు చేసుకొని వారి కోసం ఎంపిడివో కార్యాలయంలో బుదవారం నుండి ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేసినట్లు, ఈ అవకాశాన్ని అరులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలనిఎంపిడివో గార్లపాటి శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో గృహజ్యోతికి అర్హులైన కు టుంబాలు 8717 కుటుంబాలు ఉండగా, ఇప్పటి వరకు 5 వేల102 కుటుంబాల వివరాలు మాత్రమే ప్రజా పాలన పోరల్ఆన్లైన్లో అప్లోడ్ అయిందని, మిగతా వారి సౌకార్యార్థం ఎంపిడివో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ ను గృ హజ్యోతికి అర్హులైన వారందరు సద్వినియోగం చేసుకొని అధార్ కార్డుతో పాటు తెల్ల రేషన్ కార్డు, గతంలో వచ్చిన విద్యుత్తుబిల్లుకు సంబందించిన బిల్లు రిసిప్పు, ఫోన్ నెంబర్ వివరాలను ఆన్లైన్లో నమోదు చేసుకుంటే మార్చి నెల నుండి జీరో విద్యుత్తు బిల్లు వస్తుందని తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ




**జనగామ జిల్లా/రఘునాథపల్లి /( అక్షరం న్యూస్) మార్చి 6:** లయన్స్ క్లబ్ సీనియర్ నాయకులు శ్యామిశెట్టి శంకరయ్య, కూరెళ్ళి ఉపేందర్ ల పెళ్లిరోజు వేడుకలను మండల కేంద్రంలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేం ద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం శంకరయ్య, ఉపేందర్ మాట్లాడుతూ పెళ్లిరోజుతోపాటు పుట్టినరోజు సందర్భంగా ప్రతి ఒక్కరు. పేదలకు ఏదో రూపంలో ఉద్దేశంతో పండ్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. మునుముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడనున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై ఎన్టిపిసి డిగ్రీ కాలేజీలో అవగాహన కార్యక్రమం



**జ్యోతి నగర్ మార్చి 6 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** గోదావరిఖని ఎన్ టి పి సి లోని ట్రినిటీ డిగ్రీ కాలేజ్ లో బుధవారం సైబర్ క్రైమ్ సీఐ జె కృష్ణ మూర్తి విద్యార్థులకు మరియు సిబ్బందికి సైబర్ నేరాలు జరిగే విధానం మరియు సైబర్ నేరాలకు గురి కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. సైబర్ నేరానికి గురి అయితే వెంటనే లి1930లి నెంబర్ కి కాల్ చేయాలని లేదా లిబి%ఎఎవతీషతీఅఎవ.స్త్రశీజ.అఅ%బిలి లో పిర్యాదు చెయ్యాలని వివరించారు. కార్యక్రమంలో ట్రినిటీ డిగ్రీ కళాశాల విద్యార్థులు, కళాశాల ప్రిన్సిపాల్ యుగేందర్, లెక్చరర్స్, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది వెంకటేష్, కుమార్, సతీష్ పాల్గొన్నారు.

## మహాశివరాత్రి జాతరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తాం



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మార్చి - 06 (అక్షరం న్యూస్):** ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో నిర్వహించే మహాశివరాత్రి జాతరకు 23 మంది రెనోవేషన్ కమిటీ సభ్యులను దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ నియామకం చేశారు. బుధవారము సాయంత్రం సాగరం వెంకటస్వామి, కూరగాయల కొమురయ్యల ఆధ్వర్యంలో రాజన్న ఆలయ%శీ% తో పాటు వసతి గదుల విచారణ కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. ఆలయంలో పనిచేస్తున్న అవుట్సోర్సింగ్ కార్మికులు సుమారుగా 250 మంది కార్మికులు గత పది,పదిహేను సంవత్సరాల నుండి చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నారు. వీరి సమస్యల పరిష్కారం కోసం దేవాదాయ శాఖ రేపు మంత్రి రానున్న క్రమంలో వీరి సమస్యలను వారి దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు ఈ కార్యక్రమం లో రేషవేశన్ కమిటీ సభ్యులు చింతపంంటి రామస్వామి, ధర్నా మల్లేశం, చేపూరి గంగాధర్,అనుమల్లా చంద్రం, కాంగ్రెస్ నాయకులు ఫిరోజ్ ఖాన్ సత్యంతో పాటు పలువురు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న చేరికలు..

**- కాంగ్రెస్ పార్టీ లో చేరిన వేములవాడ మున్సిపల్ కౌన్సిలర్ గూడూరి లక్ష్మి- మధు.**
**- కండువా కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మార్చ్ - 06 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం 25 వార్డుకు చెందిన గూడూరి లక్ష్మి- మధు సుమారు 100 మందితో బుధవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.. వారికి ప్రభుత్వ విప్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి పార్టీలో చేరడం జరిగిందన్నారు.25 వ వార్డు అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీలో చేయడం జరిగిందన్నారు.రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు.. అందరం కలిసికట్టుగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు..

## కత్తెరసాల మల్లన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే విజ్జన్న



**ఓదెల /పెద్దపల్లి మార్చి 06(అక్షరం న్యూస్) :** బుధవారం ఓదెల మండలం, కనగర్తి గ్రామంలో స్వయంబు వెలిసిన కత్తేరసాల మల్లన్న స్వామి జాతర మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి, చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి,ఉద్యమ కారుడు ఐలయ్య, శంకర్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కమనీయం-రమణీయం శ్రీ శివపార్వతుల కల్యాణం

**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీ మార్కండేయ స్వామి దేవాలయం లో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లోభాగంగా బుధవారం ఉదయం స్వామి వారికి అభిషేకము నిర్వహించారు. ఆలయ పూజారి గంట్యాల విద్యాసాగర్ శర్మ ఆధ్వర్యంలో అర్చక బృందం శివపార్వతులకళ్యానాన్ని అత్యంత వైభవంగా జరిపించారు. ఈ కళ్యాణంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామి వార్ల కల్యాణాన్ని తిలకించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం స్వామి వార్ల శోభాయాత్ర కన్నుల పండుగగా జరిగింది.ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామ ప్రజలు, శివ స్వాములు ,తదితరులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ టికెట్ నేతకాని మహర్లకే ఇవ్వాలి



**జ్యోతి నగర్ మార్చి 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్.** తెలంగాణ రాష్ట్రంలో 18 లక్షల పైచిలుకు ఉన్న నేతకాని మెహర్లకు పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ టికెట్ ఇవ్వాలని నేతకానిమహర్ అక్కుల పరిరక్షణ సంఘం డిమాండ్ చేసింది. ఓలంపియా హోటల్, సూర్యలాగ్ కాంప్లే, హైదరాబాద్ లో నేతకాని మహర్ హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం హైదరాబాద్ ఒలంపియా హొటల్ లో బుధవారం రాష్ట్ర అధ్యక్షులు ఏ స్కూరి రాజమల్లు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిధులు గా జాతీయ నేతకాని, మహార్ హక్కుల పరిరక్షణ సంఘం మరియు జాతీయ ఎస్.సి., ఎస్.టి. బి.సి. మైనార్టీ సెల్ కన్వీనర్ గోమాస శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేతకాని, మహర్ సామాజికవర్గం రాజకీయంగా, విద్యా, ఉద్యోగ, ఆర్థికపరంగా అభివృద్ధి చెందాలని తెలియజేసినారు, తెలంగాణ రాష్ట్రంలో 18 లక్షల పై చిలుక పై చిలుకు జనాభా కలిగిన మనము ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరినారు. నేతకాని, మహార్ సామాజిక వర్గం జాతీయ కో-ఆర్డినేషన్ కమిటీలో చురుకైన పాత్ర పోషించాలని చెప్పినారు. గౌరవ అతిధులుగా జాతీయ స్టీరింగ్ కమిటీ చైర్మన్ బండారి కనకయ్య హాజరైనారు. ఈ సమావేశం లో జవ్వాజి తిరుపతి రాష్ట్ర అధ్యక్షులు, భీం సైనిక్ దళ్దర్గం ఎల్లయ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నం ప్రదీప్ , రాష్ట్ర యూత్ అధ్యక్షులు దాగం మల్లేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు దీకొండ కాంతారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కామెర లక్ష్మణ్, జాతీయ కార్య దర్శి పొట్టాల నాగరాజుగారు, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు అంతర్గాం రాజమౌళి, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఇప్పల గంగారం, జగిత్యాల జిల్లా అధ్యక్షులు జాడి రాంబాబు, మూలుగు జిల్లా అధ్యక్షులు గోగుల మధన్, రాష్ట్ర , యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ముడిమడుగుల శ్రీనివాస్, మంచిర్యాల జిల్లా జనరల్ సెక్రెటరీ, కామెర అనూష్, మంచిర్యాల జిల్లా మహిళా అధ్యక్షురాలు దుర్గం విజయ, పెద్దపల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలు గోమాస భూమయ్య, భూపాలపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బౌతు రాజేష్, భూపాలపల్లి జిల్లా జనరల్ సెక్రెటరీ దుర్గం రాధ, భూపాలపల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలు వినోద్, మంచిర్యాల జిల్లా యూత్ అధ్యక్షులు సల్లూరి వినోద్, మంచిర్యాల జిల్లా యూత్ అధ్యక్షులు భౌతు రాజేష్, భూపాలపల్లి జిల్లా యూత్ అధ్యక్షులుల దుర్గం అంజయ్య, జగిత్యాల జిల్లా జనరల్ సెక్రెటరీ దుర్గయ్య, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పూసల లక్ష్మయ్య, ములుగు జిల్లా ఉపాధ్యక్షులు పాల్గొన్నారు ఈ సందర్భంగా పలు తీర్మానాలు ఆమోదించారు ..

- పెద్దపల్లి పార్లమెంటు (ఎస్.సి) సీటు నేతకాని మహార్ సామాజిక వర్గానికి కేటాయించాలి.
- నేతకాని మహార్ సామాజిక వర్గంపై జరుగుచున్న కుట్రలను త్రిప్పి కొట్టాలని చర్చించడం జరిగింది.
- నేతకాని సర్టిఫికేట్ నేతకానికి బదులుగా నేటా కాని అని వస్తున్న దానిని సవరించాలని చర్చించడం
- రాష్ట్రంలో పెరిగిన ఎస్.సి. ల జనాభాను పరిగణలోకి తీసుకుని, రిజర్వేషన్ 20% పెంచాలి.
- ఏజెన్సీ ప్రాంతములో నివసిస్తున్న నేతకానిలకు గిరిజనులతో సమానంగా భూ హక్కులు కల్పించాలి. మరియు ఉద్యోగములో ఎజెన్సీ రిజర్వేషన్ కూడా ఆమలు చేయాలి.
- ఎ.బి.సి.డి.వర్గీకరణ లో నేతకాని సామాజిక వర్గాన్ని ఎ గ్రూపులో చేర్చి 4% శాతం రిజర్వేషన్ కేటాయించాలి.
- నేతకాని సామాజిక వర్గానికి ప్రత్యేకంగా ఫైనాన్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి.
- రాష్ట్రంలో ఉన్న ఎస్.సి. బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయడానికి స్పెషల్ నోటిఫికేషన్ విడుదలచేయాలి. తదితరుల డిమాండ్లను ఆమోదించారు.
- నేతకాని సామాజిక వర్గానికి కార్పోరేషన్ చైర్మన్ పదవులు ఇవ్వాలి.ఈ రాష్ట్ర కార్యవర్గ సమావేశములో వివిధ జిల్లాలనుండి జిల్లా కార్యవర్గసభ్యులు, అనుబంధసంఘాల కార్యవర్గసభ్యులు మరియు రాష్ట్ర ముఖ్య నాయకులు హాజరయ్యారు.

# కరెంట్ షాక్‌తో గొర్ల కాపరి మృతి



**ఓదెల/ పెద్దపల్లి మార్చి 06(అక్షరం న్యూస్):** ఓదెల మండలంలోని జీలకుంట గ్రామ శివారులో రైతు మక్క జొన్న పంటను అడవి పందుల నుండి కాపాడుకోవడం కోసం తన పంట చేను చుట్టూ విద్యుత్తు వైర్లు అమర్చారు అనుకోకుండా విద్యుత్ వైర్పు తగిలి ప్రమాదవశాస్తు అక్కడికక్కడే మృతి చెందిన గొర్ల కాపరి కొమ్ము కొమురయ్య యాదవ్ స్థానిక వివరాలకు వెళ్తే కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోగల ఆబాది జమ్మికుంట గ్రామానికి చెందిన గొర్ల కాపరి కొమ్ము కొమరయ్య యాదవ్ వయసు 60 గత పది రోజుల క్రితం నలుగురు మిత్రులతో కలిసి గొర్లమంద మేపుకుంటూ బతుకుతెరువు కోసం మూగజీవాలను మేపుకుంటూ తన బంధువుల గ్రామమైన జీలకుంటకు వచ్చే గత నాలుగు రోజుల నుండి జీలకుంట గ్రామంలో ఓ రైతు పత్తి చేనులో మంద పెడుతూ బుధవారం ఉదయం లేచి కాలకృత్యాలు చేసుకొని వెళ్లి పక్కనే ఉన్న పొలంలో నీరు కనబడడంతోటి పొలం దగ్గరి పంపు నీరు పోయడం కనిపించడం వలన అక్కడికి వెళ్లే క్రమంలో పక్కనే ఉన్న మక్క జొన్న చేను చుట్టూ అడవి పందుల నుండి పంటను రక్షించడం కోసం జీలకుంట గ్రామానికి చెందిన రైతు బంగారు కొమురయ్య తన పంటను కాపాడుకోవడం కోసం కరెంటు వైర్ పెట్టడం వలన అది గమనించకపోయి కాలుకు తగిలి పూర్తిగా కరెంటు వైర్ పైనే బోర్ల బొక్కల పడిపోయి అక్కడికక్కడే మృతి చెందాడు మృతుడు కొమురయ్యకు ఇద్దరు కుమారులు ఒక కూతురు భార్య కొమురయ్య మరణించిన వార్త విని హుటాఉట్టిన అక్కడికి చేరుకొని కూతురు కొడుకులు భార్య విలపిస్తున్న తీరు అందర్నీ కలిసివేసింది బతుకుతెరువు కోసం వలస వచ్చిన కొమురయ్య ఏకంగా కరెంటు ప్రమాదంలో కానరాని లోకానికి వెళ్లిపోవడంతో ఎవరిని చూసుకొని బతకాలి అని ఏడుస్తుంటే పలువురిని కంటతడపెట్టింది ప్రమాద వార్త తెలిసిన వెంటనే స్థానిక పొత్కపల్లి ఎస్సై అశోక్ రెడ్డి సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వై సుబ్బారెడ్డి కలిసి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను తెలుసుకొని మృతి చెందిన కొమురయ్యను పోస్టుమార్టం పంపించారు అనంతరం సిఐ సుబ్బారెడ్డి మాట్లాడుతూ పంటను కాపాడుకునే క్రమంలో కరెంటు వైర్ పెడితే ప్రమాదం తెలిసి కూడా రైతులు కరెంటు వైర్లు పెట్టి తన తండ్రి చావుకు కారణమైన బంగారు కొమురయ్యపై చర్యలు తీసుకోవాలని తమకు న్యాయం చేయాలని మృతి చెందిన కొమురయ్య కొడుకు కొమ్ము సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలియజేశారు.

# ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులు స్వామి వారిని దర్శించుకునేలా చూడాలి





**- మహాశివరాత్రి జాతరకు 1500 మంది సిబ్బందితో పటిష్ట భద్రత.**
**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మార్చి - 06 (అక్షరం న్యూస్):** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి పుణ్యక్షేత్రంలో ఈ నెల 07,08,09 తేదీల్లో నిర్వహించబోయే మహాశివరాత్రి జాతరకు వివిధ జిల్లాల నుంచి బందోబస్తుకు వచ్చిన పోలీసు సిబ్బందికి వేములవాడ పట్టణంలోని మహారాజా ఫంక్షన్ హాల్ లో విధుల నిర్వహణపై దిశ నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులు స్వామి వారిని దర్శించుకునేలా,ఎలాంటి అవచినీయ సంఘటనలు జరగకుండా 1500 మంది పోలీస్ సిబ్బందితో పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయడం జరిగింది.బందోబస్తుని 7 సెక్టార్స్ గా విభజించి మూడు షిఫ్టు ల పద్దతిన విధులు కేటాయించడం జరిగింది. ఎన్నో వ్యయప్రయాసాలకు ఓర్చి సుదూర ప్రాంతాల నుంచి స్వామి వారి దర్శనానికివచ్చే భక్తులకు పోలీస్ సిబ్బంది ఓపికతో సలహాలు,సూచనలు ఇవ్వాలన్నారు.. జాతరకు వచ్చే భక్తుల మన్ననలు పొందేలా విధులు నిర్వర్తించాలని,ఎక్కడ కూడా అసౌకర్యం కలగకుండా అందరూ సమన్వయంతో పని చేయాలని సూచించారు.దేవస్థానం వద్ద విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండి భక్తులు క్యూ లైన్ పాటించేలా చూడాలని,భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా 24 గంటలు పోలీస్ నిఘా ఉంచాలని,ఏదైనా ఇబ్బందులు తలెత్తితే కంట్రోల్ రూంకు తెలియజేయాలన్నారు. ఎక్కడాఎలాంటి ఇబ్బందులు వచ్చిన ఎదుర్కొనేలా స్పెషల్ పోలీస్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని,ప్రతి ఒక్క భక్తుడు ప్రశాంతమైన వాతావరణంలో శ్రీరాజరాజేశ్వరస్వామిని దర్శించుకుని క్షేమంగా తిరిగి వెళ్లేవిధంగా ప్రతి పోలీస్ బాధ్యతగా విధులు నిర్వర్తించాలన్నారు. శ్రీ రాజరాజేశ్వర అలయాలతో పాటు అనుబంధ ఆలయాలు అయిన భీమేశ్వర,నగరేశ్వర,కేదారేశ్వర, బద్దీపోచమ్మ, నాంపెల్లి,అగ్రహారం దేవాలయాల వద్ద బందోబస్తు ఉంటుందన్నారు. భక్తజన సందోహం ఉన్నచోట దొంగతనాలు,చైన్ స్నాచింగ్ ఇతరనేరాలు జరుగకుండా అరికట్టేందుకు క్రైమ్ పార్టీలు నిరంతరం నిఘా ఉంచాలన్నారు.జాతరలో మహిళా రక్షణార్థం షీ టీం బృందాలు కూడా సివిల్ డ్రెస్ లలో విధుల్లో ఉంటారని పేర్కొన్నారు.ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనపడితే అధికారులకు తెలియజేయాలన్నారు. జాతరకు భారీ సంఖ్యలో వచ్చే వాహనాలను క్రమ పద్ధతిలో పార్కింగ్ చేసేలా చూడాలన్నారు.ట్రాఫిక్ విధుల్లో ఉన్న సిబ్బంది ట్రాఫిక్ జామ్ అవకుండా నియంత్రణ చేయాలని,జాతరకు వచ్చేవాహనాల ద్వారా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు. పట్టణంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా రూట్ మ్యాప్ లు అన్ని ప్రదేశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని, రాత్రి వేళలో ప్రమాదాలు జరగకుండా స్టాపర్స్, కోన్స్, స్టిక్కర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ట్రైనీ ఐపీఎస్ రాహుల్ రెడ్డి,డిఎస్పీ నాగేంద్రచారి, చంద్రశేఖర్ రెడ్డి,సర్వర్,సి.ఐ లు ,ఎస్.ఐ లు వివిధ జిల్లాల నుండి వచ్చిన పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# అక్రమ రవాణా చేస్తూ పట్టుబడ్డ 400 బస్తాల రేషన్ బియ్యం...

**వైరా ఏసీపీ రెహమాన్**

**ఖమ్మం/వైరా మార్చి 6 (అక్షరంన్యూస్):** ప్రజా పంపిణీ బియ్యంతో దందా చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని వైరా ఏసీపీ యం.ఏ రహెమాన్ అన్నారు... బోనకల్లు పోలీస్ స్టేషన్ పరిధిలోని రవినూతల వద్ద అక్రమంగా రవాణా చేస్తున్న 400 బస్తాల రేషన్ బియ్యాన్ని బోనకల్లు ఎస్సై మధుబాబు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు బోనకల్లు పోలీస్ అధికారులు వాహనాలను తనిఖీ చేస్తుండగా జగ్గయ్యపేట నుంచి రాజమండ్రికి వెళ్తున్న లారీని తనిఖీ చేశారు. ఏపీ 16 టివై6599 నెంబర్ గల లారీలో అక్రమంగా తరలిస్తున్న సుమారు 400 బస్తాలు /ఇరువై టన్నుల రేషన్ బియ్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ బియ్యం ఎక్కడి నుంచి సేకరించి ఎక్కడికి తీసుకెళ్తున్నారు. ఎవరు ఈ పనికి పురామయించారు అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారని, ప్రాథమికంగా షేక్ మస్తాన్ 30 సం, డ్రైవర్ జగ్గయ్యపేట. - షేక్ ఇనౌతుల్లా 40 సం, యజమాని %తీ/శీ% జగ్గయ్యపేట. ఆర్గనైజర్ ఆత్మకూరి జగదీష్ %తీ/శీ% ఖమ్మం. పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలనే పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు పోలీసులు అధికారులు అక్రమ వ్యాపారులపై ఉక్కుపాదం మోపుతున్నామని తెలిపారు. అక్రమ వ్యాపారం చేస్తున్న నిర్వాహకులపై కేసు నమోదు చేయడంతో పాటు తరచూ నేరం చేస్తూ పట్టుబడితే పీడీ యాక్ట్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.రాష్ట్ర సరిహద్దు రవాణాపై నిఘా పెట్టామని, తనిఖీలు ముమ్మరం చేశామని ఇలాంటి అక్రమార్కులపై కఠినంగా వ్యవహరిస్తామని వెల్లడించారు.

